بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 48

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

26 నవంబర్ 2020, 10 రబీఉస్సాని 1442, 26 నవ్వత్ 1399.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدۡخِلُھُمۡ جَنّٰتٍ تَجۡرِیۡ مِنۡ تَحۡتِھَا الۡاَنۡھٰرُ خٰلِدِیۡنَ فِیۡھَاۤ اَبَدًا ؕ وَعۡدَ اللّٰہِ حَقًّا ؕ

అనువాదం: ప్రజలలో విశ్వసించిన వారిని, సత్కార్యములను ఆచరించిన వారిని మేము తప్పకుండా పంట కాలువలు ప్రవహించునట్టి స్వర్గములోకి ప్రవేశింప జేయుదుము. వారు ఎల్లప్పుడు అందులోనే ఉంటారు. ఇది దేవుని స్వచ్ఛమైన వాగ్దానం.
(నిసా: 123)

## మన జమాఅత్ సభ్యులు తమలో పవిత్రతను అలవర్చుకోవడం చాలా ముఖ్యం. మానవుడు తన హృదయాన్ని పదే పదే మేల్కొల్పుచూ సత్యస్వభావాన్ని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలి.

### ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

మన జమాఅత్ సభ్యులు తమలో పవిత్రతను అలవర్చుకోవడం చాలా ముఖ్యం. ఎందుకనగా అట్టి పవిత్రత వలన తాజా తాజా విజ్ఞానం లభిస్తుంది. ఒకవేళ జ్ఞానవంతుడనని ప్రకటన చేసి అందుకు అనుగుణముగా నడుచుకోనిచో వారి ప్రకటన కేవలం ఉత్తుత్తదే అవుతుంది. కావున ఇతరుల అలసత్వం మన జమాఅత్ సభ్యులను నిర్లక్ష్యంలో పడవేయకూడదు. ఫలితముగా వారు సోమరులుగా మారుటకు దారి తీయకూడదు. పరుల ప్రేమాభిమానాలు దక్కడం లేదని వారు తమ హృదయాలను కఠినం చేసుకోకూడదు.

మానవుడు ఎన్నో కోరికలను, ఆకాంక్షలను కల్గి ఉంటాడు. కాని దేవుని ఇచ్ఛ ఎవరికి తెలుస్తుంది. కోరికలకు అనుగుణముగా జీవితం కొనసాగదు. ఆకాంక్షలు ఒక పరంపరను కల్గియుండగా, దైవేచ్ఛ మరో పరంపరను కల్గి ఉంటుంది. దైవేచ్ఛయే సరైన పరంపర. దైవ సన్నిధిలో మానవ ప్రతిమ స్పష్టముగా ఉంటుంది. అట్టి ప్రతిమను గూర్చి ఏమి వ్రాయబడిందనే విషయం మానవునికి ఎలా తెలుస్తుంది?. అందుకే మానవుడు తన హృదయాన్ని పదే పదే మేల్కొల్పుచూ సత్యస్వభావాన్ని అర్థం చేసుకొను టకు ప్రయత్నించాలి.

దేవుని పట్ల ఉన్న ప్రేమాభిమానంలో తమ మనోవాంఛనలను సైతం అంతమొందించుకొని తన వ్యక్తిత్వంను అతని వైభవంలో మమేకం చేయడం కూడ ఏకేశ్వర ఆరాధనలో ఒక భాగం.

వైభవోపేతుడైన అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌లలో తెల్పినట్లుగా, ఒక సమయంలో మానవులు, జంతువులు, పశు పక్షాదులు, భూమ్యాకాశములు మరియు భూమ్యాకాశములలో ఉన్నటు వంటివి ఏమి ఉండేవి కాదని, కేవలం అల్లాహ్ ఒక్కడే ఉండేవాడనే విషయం మానవులందరికి తెలుసు. ఇస్లాం సిద్ధాంతం కూడ ఇదే. **వ లం యకున్ మఅహూ షైఅన్** అనగా దేవునితో పాటు ఎలాంటి పదార్థం ఉండేది కాదు. అదే విధముగా మరొక సమయంలో కేవలం దేవుడు తప్ప మరెవరు ఉండరనే విషయాన్ని కూడ అతడు మనకు ఖుర్ఆన్ మరియు హదీస్‌ల ద్వారా తెల్పినాడు. ఆ కాలం చాల భయంకరమైన కాలమగును. అతనిని విశ్వసించడం ప్రతి విశ్వాసి మరియు ప్రతి ముసల్మానుడి విధి. అతనిని విశ్వసించని వారు అవిశ్వాసులు, ధర్మభ్రష్టులుగా గుర్తించ బడుతారు. స్వర్గం, నరకం, ప్రవక్తలు, దైవ గ్రంథాలను విశ్వసించినట్లుగానే అట్టి ఘడియను కూడ విశ్వసించడం తప్పనిసరి. ప్రాణాలను వశపర్చుకొనుటకు శంఖం పూరించినప్పుడు ఈ జగమంతయు నాశనమై పోవును. ఇదే దైవ సాంప్రదాయం, ఇదే దైవకారుణ్యం.

## ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తఖీమ ఒక అసాధారణమైన దుఆ.

కావున తనకు సిరాతే ముస్తఖీమ్ చూపమని అల్లాహ్ తాలాతో దుఆ చేయునట్టి వ్యక్తి మేథస్సు కూడ అందుకు అనుగుణముగానే ప్రభావితం చెందును. అంతేగాకా తన పనులన్నింటికి కూడ అలాంటి మార్గమును అనుసరించుటకే అతడు తన ఆలోచన శక్తిని ఖర్చు చేయుటకు ప్రయత్నించును. ఒక వ్యక్తి తన పనులన్నింటికి ఈ క్రింది సూత్రాలను అనుసరించినచో అనగా (1) నా పనులన్ని మంచి మార్గము ద్వారానే పూర్తి కావలెయును. (2) నేను ఒక స్థాయికి చేరిన తరువాత సంతృప్తి చెంది అక్కడే కూర్చోకుండా అసాధారణ ప్రగతి ఆకాంక్షను తన మనస్సులో కల్పించు కుంటాను. (3) నా సమయం వృధా కాకూడదు. తక్కువ సమయంలో నా పనులు పూర్తి అయ్యే మార్గాన్ని నేను ఎంచుకుంటాను. వంటి వాటిని అతడు కల్గి యున్నచో అతని ఉన్నత లక్ష్య సాధన మరియు అతని ఆచరణలో సంస్కరణ అతని క్రమేణ కృషిలో ఏమైన అనుమానం ఉంటుందా?.

ఒక ముస్లిం ఈ దుఆను స్వచ్ఛమైన మనస్సుతో యాచిస్తూ, ఆ దుఆ భావాలను గ్రహించినచో దుఆల రూపంలో అతనికి లభించే ప్రయోజనాలు తప్పకుండా లభిస్తుంటాయి పైగా వారి మనస్సుపైన పడే అట్టి ప్రయోజనాల ప్రభావాలు కూడ ఏమాత్రం తక్కువ స్థాయిని కల్గి యుండవు. (తఫ్సీరే కబీర్, సంపుటి 1, పుట 33, ప్రచురణ ఖాదియాన్ 2010).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు: "ప్రాపంచిక ప్రభుత్వాలు ఒక దేశంలో ప్రవేశించినప్పుడు కేవలం తమ అధికారంను ప్రదర్శించడం కోసం ఆ దేశ ప్రజలపై గ్రుడ్డిగా దౌర్జన్యం చేయడం ప్రారంభిస్తాయి. కాని ఇస్లాం ధర్మం అందుకు ఏమాత్రం అనుమతించడం లేదు. ఈ విషయంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపారు: మీరు జయించిన దేశంలోకి ప్రవేశించినప్పుడు ప్రజలకు ఇబ్బందికరమైన శాసనాలను కాకుండా ఆచరించుటకు సులువైన శాసనాలను అమలుపర్చండి.

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

హజ్రత్ ముఘైరహ్ రజి బిన్ షుఅబ లేఖకుడు వర్రాద్ ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ ముఘైరహ్ బిన్ షుఅబ నాతో ఒక లేఖ వ్రాయించారు. దానిని హజ్రత్ ముఆవియా రజి కు పంపారు. ఆ లేఖలో ప్రతి ఫర్జ్ నమాజ్ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆను పఠించేవారు:

لَاۤ اِلٰہَ اِلَّا اللّٰہُ وَحۡدَہٗ لَا شَرِیۡکَ لَہٗ لَہُ الۡمُلۡکُ وَلَہُ الۡحَمۡدُ وَھُوَ عَلٰی کُلِّ شَیۡءٍ قَدِیۡرٌ اَللّٰھُمَّ لَا مَانِعَ لِمَاۤ اَعۡطَیۡتَ وَلَا مُعۡطِیَ لِمَا مَنَعۡتَ وَلَا یَنۡفَعُ ذَا الۡجَدِّ مِنۡکَ الۡجَدُّ

అనగా: అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేదు, అతడు ఏకేశ్వరుడు. అతనికి సాటి మరెవ్వరు రారు, అతడే చక్రవర్తి. సంకీర్తనలన్నియు అతనికే చెందును. అతడు ప్రతి విషయంలోను సర్వాధికారాలను కల్గియున్నవాడు. ఓ అల్లాహ్! నీవు అనుగ్రహించ దలచినచో అడ్డుకునేవాడు ఎవడు ఉండడు. ఒకవేళ నీవే అడ్డుకున్నచో మాకు అనుగ్రహించు వాడు ఎవడు ఉండడు. ఒక దాతకు ఎంత అనుగ్రహ శక్తియున్నను నీ ముందు ఆ శక్తి ఎలాంటి ప్రయోజనమును చేకూర్చదు.
**(సహి బుఖారి, కితాబుల్ అజాన్, సంపుటి 2, ప్రచురణ ఖాదియాన్ 2006).**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: మీలో ఎవరైన జుమా నమాజ్‌కు రావాలని నిశ్చయించుకున్నచో వారు స్నానం చేసి రావలెయును.

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: యుక్త వయస్సుకు వచ్చిన ప్రతి ఒక్కరికి జుమా రోజు స్నానం చేయడం విధింగావించబడినది.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:

### నిజమైన వాగ్దానము నలువైపుల నుండి ప్రకాశించును.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతపై ఎంత సంభాషించినను తక్కువే అవుతుంది. నేడు కూడ ప్రపంచపు ఒక భాగము, అధికులతో కూడిన ఒక వర్గము వారి (అ)ని విశ్వసించు భాగ్యమును కోల్పోయినది. ఇందుకు బాధ పడవలసిన పని లేదు. సాక్ష్యాలతో, ఆరాధాలతో మనం ప్రపంచాన్ని ఎప్పుడో జయించాము. గత 125 సంవత్సరాలుగా ఈ విజయ ప్రాంతం మన ఆధినంలోనే ఉన్నది, ఇకపై కూడ ఎల్లప్పుడు మన వద్దనే ఉండును. ఇక సంఖ్యాపరమైన విజయమును చూసినచో అది కూడ దూరంగా లేదు. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంఖ్యా పరమైన జమాఅత్ విజయమును గూర్చి కూడ భవిష్యవాణి చేశారు. వారిట్లనిరి. అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను అన్ని దేశాలలో వ్యాపింపజేయును. ఆధారాలు, నిదర్శనాల దృష్ట్య అందరిపై విజయమును ప్రసాదించును. ఆధారాలు, నిదర్శనాల విజయం నేను ముందుగా తెల్పినట్లు నేడు కూడ మన ఆధినంలోనే ఉన్నది. అదే విధముగా సంఖ్యపరమైన విజయం ఎప్పుడు సిద్ధిస్తుంది? అని సమయం, ప్రామాణికంను చూసినచో ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా భవిష్యవాణి చేసిరి. వారిట్లనిరి:

" నేటి నుండి మూడవ శతాబ్దం పూర్తి గాకముందే ఏసుక్రీస్తు కోసం ఎదురుచూసే ముసల్మానులు, క్రైస్తవులు పూర్తిగా నిరాశ, నిస్పృహ చెంది, వారి అసత్య సిద్ధాంతమును వదలివేయుదురు. ప్రపంచములో ఒకే ధర్మముండును, ఒక మార్గదర్శకుడు ఉండును. నేను విత్తడం కోసం వచ్చాను, కావున నా హస్తాల ద్వారా విత్తడం జరిగింది. ఇకపై అది పెరుగును, పుష్పములు వచ్చును, ఫలములిచ్చును. దానిని అడ్డుకునేవారు ఎవరు లేరు." (తజ్‌కురతు ష్షహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి20, పుట 67).

తజ్‌కురతు ష్షహాదతైన్‌ను 1903లో రచించారు, ఈ భవిష్యవాణి చేసి నేటికి 115 సంవత్సరాలు గడిచినది. మూడవ శతాబ్దం పూర్తి అవడానికి 185 సంవత్సరాలు మిగిలియున్నవి. 185 సంవత్సరాల తరువాత ప్రపంచము మొత్తంమీద అహ్మదియ్యత్ విజయము సాధించును. అల్లాహ్ కోరుకున్నచో అంతకన్న తక్కువ సమయంలో కూడ అహ్మదియ్యత్ ప్రపంచముపై విజయం సాధించవచ్చును. ఇలా జరుగునని మనం అల్లాహ్‌పై నమ్మకాన్ని కల్గి యున్నాము, ఓ అల్లాహ్! అతి తొందరలో ఇస్లాం, అహ్మదియ్యత్‌కు విజయంను ప్రసాదించుము. (ఆమీన్).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనపు ఆధారాలు అనేకముగా ఉన్నాయి. మేము వాటిలో నుండి వేటిని ప్రస్తావించాలి, వేటిని ప్రస్తావించకూడదు. ఏ కోణంలో చూసిన మనపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత బహిర్గతమగును. ఖాదియాన్ అనబడే ఒక చిన్న గ్రామము నుండి వెలువడిన ఒక చిన్న పిలుపు నేడు ప్రపంచములోని 212 దేశాలలో మారుమ్రోగుతుంది. ప్రపంచము నేడు జమాఅత్‌ను గుర్తిస్తుంది. పైగా ఎంతో గౌరవ, మర్యాదలనిస్తుంది. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ వివిధ దేశాల పార్లమెంటు సభలలో ఇస్లాం యొక్క మహత్తరమైన, శాంతి ప్రదమైన బోధనలను పరిచయం చేస్తూ ప్రసంగిస్తున్నారు. ప్రపంచము వారిని శాంతిదూతగా గుర్తిస్తుంది. నేడు ప్రపంచానికి వారి నాయకత్వం, వారి బోధనలు, వారి మార్గదర్శకం కావాలని అంగీకరిస్తున్నారు.

హుజూర్ అన్వర్ అక్టోబర్ 2018లో అమెరికా మరియు గోయిటేమాలాలో పర్యటించారు. దివి. 21 అక్టోబర్ 2018, ఆదివారం రోజు హుజూర్ వాషింగ్‌టన్ నుండి హ్యూస్టన్‌కు ప్రయాణించిరి. 2:35 నిమిషాలకు యునైటెడ్ ఎయిర్ లైన్ విమానం యుఏ484 వాషింగ్‌టన్ డుల్లాస్ విమానశ్రయం నుండి హ్యూస్టెన్‌లో గల జార్జిబుష్ అంతర్జాతీయ విమానశ్రయం వైపు ప్రయాణించినది. గగనతలంలోకి ఎగిరిన కొద్ది సేపటికే పైలెట్ కేబిన్ నుండి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ మన విమానంలో ప్రయాణం చేస్తున్నారు. మేము వారికి స్వాగతం పలుకుచున్నామని ప్రకటించారు. ఆపై హుజూర్ అంతర్జాతీయ శాంతిదూతయని, ప్రపంచములో మత స్వాతంత్రము, సామరస్యం, శాంతి స్థాపన కొరకు ప్రయత్నిస్తు న్నారని కూడ పరిచయం చేయడం జరిగింది.

మేము ఇక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటణల సత్యతను గూర్చి ప్రస్తావిస్తూ వారి సత్యతకు అసంఖ్యాక ఆధారాలున్నాయని తెల్పినాము. ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లలో పొందుపర్చిన భవిష్యవాణుల దృష్ట్యా, ఈ సమాజపు మహాత్ముల భవిష్యవాణుల దృష్ట్యా, స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పూర్తి అయినా భవిష్యవాణుల దృష్ట్యా, వారి ద్వారా బహిర్గతమైన అద్భుతాలు, సంకేతాల దృష్ట్యా, వారి తరువాత కొనసాగుచున్న ప్రవక్తృత్వ విధానపు ఖిలాఫత్ వ్యవస్థ దృష్ట్యా, వారి ఖలీఫాల ద్వారా పూర్తి గావించబడిన భవిష్యవాణుల దృష్ట్యా, అద్భుతాలు, సంకేతాల దృష్ట్యా, జమాఅత్ అభివృద్ధి, ప్రగతి దృష్ట్యా, జమాఅత్ ఉపశాఖల దృష్ట్యా, ప్రచారం, ప్రచురణల దృష్ట్యా, ఒకే ఖిలాఫత్ ఆధినంలో ఏకమయ్యే విధానపు దృష్ట్యా, ముబల్లిఘీన్, ముఅల్లిమీన్, ప్రచారకర్తల దృష్ట్యా, ప్రపంచములో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభల ప్రగతి, ప్రభావాల దృష్ట్యా, ఇస్లాం కొరకు తమను తాము అర్పించుటకై వఖ్ఫే నౌ వంటి గొప్ప సైన్యం దృష్ట్యా, చందాలు, ధన త్యాగాల దృష్ట్యా, శత్రువుల వినాశనం, అవమానం, అపజయంల దృష్ట్యా వారి (అ) సత్యత ప్రకాశవంతమైన సూర్యుని వలే నిరూపితమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువుల అపజయాలు, అవమానాలు, వినాశనంలకు చెందిన కొన్ని విశ్వాసభరిత ఉపదేశములను ఈ క్రింద పేర్కొనడం జరుగుతుంది.

### మసీహ్ మౌవూద్ మరణంను గూర్చి దైవవాణి ప్రచురించిన వారే ముందుగా మరణించారు:–

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

"కొన్ని మస్జిద్‌లలో నేను మరణించాలని తమ ముక్కులను రాసుకున్నారు, (పదే పదే నమాజ్‌లు చేసేవారు). కొందరు అనగా మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి తన పుస్తకములో మరియు మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్ నా గూర్చి ఒకవేళ ఇతడు అసత్యుడైనచో మనకంటే ముందే మరణించును, ఇతడు మనకన్న ముందు తప్పక మరణించును, ఎందుకనగా ఇతడు అసత్యుడని ఖచ్చితమైన తీర్పును వెల్లడించారు. కాని వారు తమ పుస్తకాలను ప్రచురించి వ్యాపింపజేయగా వారే త్వరగా మరణించారు. అలావారి మరణమే ఎవరు అసత్యులెవరో తీర్మాణం చేసింది. అయినా కూడ ఈ ప్రజలు గుణపాఠంను నెర్చుకోవడం లేదు. లఖూఖేకు చెందిన మోహియొద్దిన్ నా మరణంను గూర్చి దైవవాణిని ప్రచురించెను, కాని త్వరలోనే అతడే మరణించెను. ఇదొక గొప్ప నిదర్శనం కాదా!. మౌల్వీ ఇస్మాయిల్ ప్రచురించెను, మరణించెను. మౌల్వీ గులాం దస్తఘీర్ తన పుస్తకములో అతని మరణం కన్న ముందే నేను మరణించెదనని ఎంతో గొప్పగా ప్రచురించాడు, కాని చివరికి అతడే ముందుగా మరణించాడు. ఫాద్రి హమీదుల్లాహ్ పేషావరి నా మరణంను గూర్చి 10 నెలల వ్యవధిని ప్రకటిస్తూ భవిష్యవాణి చేసి ప్రచురించెను, అతడే మరణించెను. లేఖ్రామ్ నా మరణంను గూర్చి మూడు సంవత్సరాల వ్యవదిని ప్రకటించాడు, అతడే మరణించాడు."

(తోహ్ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 45)

### మసీహ్ మౌవూద్ మరణించాలని దుఆ చేసిన వారి మెడకే మరణం చుట్టుకొంది.

" ప్రవక్త (స) కాలం తరువాత నా శత్రువులకు కాకుండా మరే దైవజనుని, ఏ సత్యప్రియుని వ్యతిరేకులకు ఇంతటి స్పష్టమైన అపజయం, అవమానం లభించినట్లు నేను ఏమాత్రం నమ్మలేను. వారు నా ప్రతిష్టను భంగపర్చుటకు దాడి చేయగా వారే అప్రతిష్టకు గురైనారు. నా ప్రాణాలపై దాడి చేస్తూ అతని సత్యఅసత్యాల ప్రమాణికం వారి కన్న ముందు నేను మరణించడాన్నే ప్రకటించారు, కాని వారే ముందుగా మృత్యువాత పడ్డారు. మౌల్వీ గులాం దస్తఘీర్ పుస్తకం చాలా కాలం క్రితమే ప్రచురించబడింది. అతడు ఎంతటి సహసంతో వ్రాసాడో చూడండి. మా ఇరువురిలో అసత్యవంతుడు ముందుగా మరణించును. కాని అతడే ముందుగా మరణించెను. దీని ద్వారా తెలియునదేమనగా, నా మరణంను ఆశించు వారు, అల్లాహ్‌తాలాతో మా ఇరువురిలో అసత్యవంతునికి ముందుగా మరణ మివ్వమని దుఆ చేసిరి. ఫలితముగా వారే ముందుగా మరణించిరి. ఇలా ఒకరు ఇద్దరు కాదు ఏకంగా ఐదుగురు ఇలా చేశారు. చివరికి ఈ ప్రపంచమును వీడి వెళ్ళారు." (తోహ్ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 46)

### ఒక ప్రపంచాన్ని బానిస వలే అంకితం చేసెను. భూమంచుల వరకు కీర్తిని ప్రసాదించెను.

అందరి కన్న ముందు మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్ నన్ను వ్యతిరేకిస్తూ మాలో అసత్యవంతుడు ముందుగా మరణించునని ప్రకటించెను. బహుశా అతడు మరణించి 10 సంవత్సరాలు గడిచి ఉంటాయనే వాస్తవం మీకు తెలిసె ఉంటుంది. మట్టిలో ఇప్పుడు అతని ఎముకలు కూడ దొరకవు. ఆ తరువాత పంజాబ్‌లో మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి వ్యతిరేకించెను. తనకు తాను గొప్పవాడినని భావించెను. అతడు కూడ తన పుస్తకములో నన్ను వ్యతిరేకిస్తూ మాలో అసత్యవంతుడు ముందుగా మరణించునని ప్రకటించెను. గులాం దస్తఘీర్ మరణించి చాలా సంవత్సరాలు అవుతుంది. ఆ పుస్తకం ప్రచురించబడింది. అదే విధముగా మౌల్వీ రషీద్ అహ్మద్ గంగూయి వ్యతిరేకించెను. నాకు వ్యతిరేకముగా ఒక ప్రకటణను ప్రచురించెను. అసత్యున్ని శపించెను. కొన్ని రోజులకే అంధుడైనాడు. వారిని చూసి గుణపాఠం నేర్చుకొండి. ఆ తరువాత లఖూఖేకు చెందిన మౌల్వీ గులాం మోహియొద్దిన్ వ్యతిరేకించుటకు నిలబడెను. (12వ పేజిలో చదువుము).

# జుమా ప్రసంగము

ఈ రోజు ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి. వీరి రజి పేరు ముఆజ్ కాగా, వీరి తండ్రి పేరు జబల్ బిన్ అమర్ మరియు తల్లి పేరు హింద్ బిన్త్ సహల్. హింద్ జుహైన తెగలోని బనూ రబాహ్ శాఖకు చెందిన వారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి అబ్దుర్రహ్మాన్ అనబడే పేరుతో కూడ పిలువబడేవారు.

అనేక చారిత్రాత్మక పుస్తకాలలో ఈ ఒక్క కథనమే పొందు పర్చబడింది. అనగా ఇస్లాంను స్వీకరించిన తరువాత హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి బనూ సల్మా వారితో కలసి వారి విగ్రహాలను పగలగొట్టినారు.

మక్కా విజయం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హునైన్ వైపు బయలు దేరారు, ఆ ప్రయాణంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజిను మక్కాలో వారికి ఇస్లాం ధార్మిక బోధనలను నేర్పించడం కోసం మరియు వారికి పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్పించడం కోసం మక్కాలోనే వదిలివేశారు.

హజ్రత్ ముఆజ్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు నమాజ్ సలుపేవారు, ఆపై వారు తమ తెగవారి వద్దకు చేరుకొని వారికి నమాజ్ చదువించేవారు.

సామూహిక నమాజ్‌లు సల్పుచున్నప్పుడు పెద్ద పెద్ద సూరహ్‌లు కాకుండా ఇలాంటి సూరహ్‌లను చదవాలని ఒక ప్రాథమిక ప్రమాణంగా వీటిని నిర్ణయించడం జరిగింది. కాని పరిస్థితులకు అనుగుణముగా, వారు వారు కంఠస్తం చేసిన విధముగా చదువించవచ్చును. కొందరికి కేవలం చిన్న చిన్న సూరహ్‌లే గుర్తుంటాయి.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కాలంలో మరియు హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ఫత్వాలు ఇచ్చేవారు.

హజ్రత్ అబూబకర్ రజికు ఏదేని విషయంలో సలహా తీసుకోవలసి వచ్చినచో వారు అన్సార్ మరియు ముహాజిర్లలోని ధర్మశాస్త్ర పండితులను, సలహాదారులను పిలిపించుకునే వారు. అప్పుడు హజ్రత్ ఉమర్‌రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజజిను పిలిపించే వారు. వీరందరు అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఫత్వాలు ఇచ్చేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నిరాకరించే వారికి అల్లాహ్ తఆలా తెలివి ప్రసాదించుగాక! వారు ఈ విషయమును అర్థము చేసుకొందురు గాక! ఇస్లాం వాస్తవికత, కలిమా వాస్తవికతను అర్థము చేసుకొను భాగ్యము అల్లాహ్ తఆలా మనకు కూడ ప్రసాదించుగాక!.

జుమా తర్వాత నేను కొన్ని జనాజాలు కూడ చదివించెదను. ఇప్పుడు వారి గురించి ప్రస్తావించెదను. మొదటి ప్రస్తావన మౌల్వీ పర్జాన్ ఖాన్ గారిది. వీరు 10 సెప్టెంబర్ తేదీన అకస్మాత్తుగా వారక్కడ మృతి చెందారు. మరో జనాజ అబ్దుల్లాహ్ మోసీకో గారు లోకల్ మిష్నరి మలేషియా గారిది. అక్టోబర్ 7వ తేదీన మృతి చెందారు. మూడవ జనాజ అబ్దుల్ వాహిద్ ముఅల్లిమ్ సిల్సిలహ్ ఖాదియాన్ గారిది. వీరు సెప్టెబర్ 12వ తేదీన 56 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజీవూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 అక్టోబర్ 2020, (23 ఇఖా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ۔
صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ۔

ఈ రోజు ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి. వీరి రజి పేరు ముఆజ్ కాగా, వీరి తండ్రి పేరు జబల్ బిన్ అమర్ మరియు తల్లి పేరు హింద్ బిన్త్ సహల్. హింద్ జుహైన తెగలోని బనూ రబాహ్ శాఖకు చెందిన వారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి అబ్దుర్రహ్మాన్ అనబడే పేరుతో కూడ పిలువబడేవారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఖజ్‌రజ్ తెగకు చెందిన ఉద్ది బిన్ సఅద్ బిన్ అలీ కుంటుబానికి చెందిన వారు. సీరత్ స్సహాబ పుస్తక రచయిత ఇలా వ్రాసారు: సఅద్ బిన్ అలీకి సల్మా మరియు ఉద్ది అనే ఇద్దరు కుమారులు ఉండేవారు. సల్మా వారసులు బనూ సల్మా పేరుతో పిలువబడేవారు, కాని ఇస్లాం ప్రారంభ కాలం వరకు ఉద్ది బిన్ సఅద్ వారసులలో కేవలం హజ్రత్ ముఆజ్ రజి మరియు వారి కుమారుడు అబ్దుర్రహ్మాన్ మాత్రమే ప్రాణాలతో ఉన్నారు. బనూ ఉద్ది తెగవారి నివాసాలు కూడ బనూ సల్మా వారి నివాసాల ప్రక్కనే ఉండేవి. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి చాలా తెల్లగా, ఎంతో అందమైన రూపు రేఖలతో, తళతళలాడే దంతాలు, నల్లటి కన్నులను కల్గి ఉండేవారు. వీరు వీరి తెగలోని యువకులందరిలో చాలా అందముగా ఉండేవారు. పైగా ఎంతో దాతృత్యం కల్గినవారు కూడ. అబూ నయీమ్ గారు ఇలా తెల్పినారు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి అన్సార్ తెగలోని యువకులందరిలో ఎంతో ధయాదాక్షణ్యం, మొహమాటం, దాన గుణంలో ఎంతో గొప్పవారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి బైఅత్-ఏ-అక్బా సానియాలో 70 మంది అన్సార్‌లతో కలసి పాల్గొన్నారు. వారు ఇస్లాంను స్వీకరించు నాటికి వారికి 18 సంవత్సరాలు గలవు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. వీరు బదర్ యుద్ధంలో 20 లేదా 21వ సంవత్సరముల వయస్సులో పాల్గొన్నారు. వారి అఖ్యాఫి సోదరుడు (అనగా ఇరువురి తల్లి ఒకరే అయినను తండ్రులు మాత్రం వేరువేరు) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జద్ద కూడ బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. ఉసదుల్ ఘాబా ప్రకారం వీరి అఖ్యాఫి సోదరుని పేరు సహల్ బిన్ ముహమ్మద్ బిన్ జద్ద. సహల్ బనూ సల్మా వారసత్వానికి చెందిన వారు. అందుకే వీరిని బనూ సల్మా వంశ వృక్షంలో కూడ పరిగణిస్తూ ఉంటారు. ముహాజిర్‌లు ప్రస్థానం

చేసి మదీనాకు వచ్చిన రోజులలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజికు మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజిల మధ్య సోదరత్వంను కుదుర్చినారు.

అనేక చారిత్రాత్మక పుస్తకాలలో ఈ ఒక్క కథనమే పొందు పర్చబడింది. అనగా ఇస్లాంను స్వీకరించిన తరువాత హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి బనూ సల్మా వారితో కలసి వారి విగ్రహాలను పగలగొట్టినారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 5, పుట 187, ముఆజ్ బిన్ జబల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ లిబ్నాన్ 2003)(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 437-438, ముఆజ్ బిన్ జబల్ వ మిన్ సాఇర్ బనీ సలమతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ లిబ్నాన్ 1990)(అల్ అసాబ ఫి త్తమీజ్ స్సహాబ, సంపుటి 6, పుట 107-108, ముఆజ్ బిన్ జబల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 1995) ( సీరస్సహాబ సంపుటి 3, పుట 497, ముఆజ్ బిన్ జబల్, దారుల్ ఇషాఅత్ కరాచి 2004).

ఇంతకు ముందు కూడ ఒక అనుచరుని ప్రస్తావనలో వారు ఏ విధముగా వారి వంశానికి చెందిన విగ్రహాలను పగల గొట్టారు? అనే విషయాన్ని తెలియజేయడం జరిగింది. హజ్రత్ అమర్ బిన్ జమూహ్ రజి తమ గృహంలో కర్రతో చేసిన ఒక విగ్రహాన్ని ప్రతిష్టించుకొని దానికి మనాత్ అని పేరు పెట్టారు. పైగా ఆ విగ్రహాన్ని చాలా గౌరవించేవారు. బైఅత్-ఏ-అక్బా సానియాలో బనూ సల్మా కుంటుంబీకులకు చెందిన కొందరు యువకులు ఇస్లాంను స్వీకరించారు. వారిలో హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి కూడ ఉన్నారు. అమర్ కుమారుడు ముఆజ్ రజి కూడ స్వయముగా బైఅత్ చేశారు. నేను తెల్పుచున్నటు వంటి ప్రస్తావన గతంలో కూడ తెలుపడం జరిగింది. ఈ విషయంను హజ్రత్ ముఆజ్ బిన్ అమర్ రజి ప్రస్తావనలో తెలియజేశాను. వారు మరల ఇలా తెల్పినారు: వారు తమ తండ్రిగారైన అమర్‌ను ఇస్లాం వైపు ఆహ్వానించుటకు ఒక ఆలోచనను రచించారు. ఈ క్రమంలోనే వారు హజ్రత్ అమర్ ప్రతిష్టించుకున్న విగ్రహాన్ని రాత్రివేళ తీసుకెళ్ళి చెత్తా చెదారం ప్రోగుచేయు చోట పడేసి వచ్చారు. ఇందుకోసం వారు ఇతర యువకుల సహాయంను తీసుకునేవారు. ఆ యువకులలో హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి కూడ ఉన్నారు. మొత్తానికి ఒకరోజు ఆ విగ్రహాన్ని ఆ చెత్తకుండి వద్ద పడేసి వస్తారు. అమర్ ఆ విగ్రహాన్ని వెదుకుతూ చివరికి దానిని ఇంటికి తీసుకవస్తాడు. నా విగ్రహాన్ని ఇలా అవమానించిన వ్యక్తి గురించి నాకు తెలిసినచో నేను వారికి అతి భయంకరమైన శిక్షను విధించెదను అని ప్రకటిస్తారు. అయినా కూడ మరల ఆ యువకులు రెండవ రోజు కూడ అదే పని చేశారు. అనగా ఆ విగ్రహాన్ని మరల చెత్తకుండిలో పడేసి వచ్చారు. అయినా కూడ దానిని వెదుకుతూ ఇంటికి తీసుకవచ్చారు. మూడవ రోజు ఆ విగ్రహాన్ని శుభ్రపర్చి మరల ప్రతిషించుకున్నారు. పైగా ఆ విగ్రహానికి తన ఖడ్గాన్ని కూడ వ్రేలాడ దీసారు. ఆపై విగ్రహాన్ని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు: నీ పట్ల ఇలా ఎవరు ప్రవర్తిస్తున్నారో దేవుని సాక్షిగా నాకు తెలియదు. కాని ఈ రోజు నేను నా ఖడ్గాన్ని నీకు రక్షణగా వదిలి వెల్లుచున్నాను. ఖడ్గం నీవద్ద ఉన్నందున ఇకపై నీవే స్వయముగా నిన్ను రక్షించుకొనుము అని తెలిపి వెళ్ళిపోయారు, కాని మరుసటి రోజు ఉదయం చూడగా మరల ఆ విగ్రహం అక్కడ కనిపించ లేదు. మరల అదే వీధిలో ఒక మురికి గుంటలో అది కూడ ఒక చచ్చిన కుక్క మెడకు వ్రేలాడుతు కనిపించింది. ఆ దృశ్యాన్ని చూస్తూ చాలా ఆవేదన చెందారు, ఎంతో కలత చెందుతూ ఇలా ఆలోచించ సాగారు: నేను దేవుడు అని భావించి ప్రతిష్టించుకున్న విగ్రహానికి తన ప్రక్కన ఉన్నటు వంటి ఖడ్గంతో తనను తాను రక్షించుకొను సామర్ధ్యం లేనప్పుడు అది నన్ను ఎలా కాపాడ గల్గుతుంది. ఒక చచ్చిన కుక్క మెడలో వ్రేలాడుతు ఉన్నటు వంటి ఈ విగ్రహం ఎలా దేవుడు కాగలదు? అని ఆలోచించెను. మొత్తానికి ఆ విగ్రహమే వారిని ఇస్లాం వైపుకు తీసుకవచ్చింది. చివరికి వారు ఇస్లాంను స్వీకరించుటకు కూడ కారణమైనది. (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 195, అమర్ బిన్ జమూహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 2003).

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజికు ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు ఈ విషయం ద్వారా మనకు తెలుస్తున్నాయి. ఉహద్ యుద్ధం తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న సమయంలో వీధులలో ఆర్తనాధాలతో కూడిన దుఆలు వినిపించ సాగాయి. ఈ ఆర్తనాధాలు ఏమిటి? అని హుజూర్ (స) అడిగి తెలుసుకోగా, అవి అన్సార్ వర్గానికి చెందిన మహిళలు వారి అమరుల విషయంలో ఏడ్చుచున్నారు అని తెలిపారు. అందుకు హుజూర్ (స) హంజా రజి కొరకు ఎవరు ఏడ్వడం లేదా? అని మరల అడిగి తెలుసుకొని, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హజ్రత్ హంజా రజి గారి మన్ననల కోసం దుఆ చేశారు. ఈ విషయం తెలుసుకున్న హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజిలు తమ తమ వీధులలోకి వెళ్ళి మదీనాలో ఏడ్చే మరియు మృతుల విశిష్టతలు తెల్పుచూ రోదించే మహిళలను ప్రోగు చేసి తీసుకవచ్చారు. ఆపై వారితో ఇలా అన్నారు: ఇక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన హంజా రజి గూర్చి ఏడ్వకుండా ఎవ్వరు కూడ అన్సార్‌లోని అమరులను గూర్చి ఏడ్వకూడదని కట్టడి చేశారు. ఎందుకనగా మదీనాలో ఎవ్వరు కూడ హజ్రత్ హంజా రజి కొరకు ఏడ్వడం లేదని హుజూర్ (స) తెల్పినారు. ఇంతటి ప్రేమాభిమానాలు వారికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉండేవి. హజ్రత్ హంజా రజి అమరుడైనందున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా బాధ కల్గింది. (సీరతున్న బవియ్యతు లి ఇబ్నే కసీర్, సంపుటి 3, పుట 95-96, ఘజ్వా ఉహద్, దారుల్ మఅరుఫతు బైరూత్ 1986).సాధారణముగా గుండెలు బాదుతూ ఏడ్వడం లేక మృతుల విశిష్టతలను తెల్పుచూ ఏడ్వడం వంటి వాటికి అనుమతి లేదు, కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత సమయం అందుకు అనుమతినిచ్చారు. లేక బహుశా ప్రజల మనస్సులో ఉన్నటు వంటి బాధను చూసి హజ్రత్ హంజా కొరకు కూడ ఎవరైన బాధ పడితే ఎంత బాగుండునో అని భావోద్వేగానికి గురై ఉండవచ్చును. మొత్తానికి ఇలా అరుపులు పెడుతూ ఏడద్వం ఇస్లాంలో అనుమతి లేదు. స్వయముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి వాటికి అనుమతి నివ్వలేదు.

మక్కా విజయం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హునైన్ వైపు బయలు దేరారు, మక్కా కు ఈశాన్యంలో ఉన్నటు వంటి తాయిఫ్ నగరానికి సమీపంలో ఉన్నటు వంటి లోతట్టు ప్రాంతం పేరు హునైన్ ప్రాంతం. ఆ ప్రయాణంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజిను మక్కాలో వారికి ఇస్లాం ధార్మిక బోధనలను నేర్పించడం కోసం మరియు వారికి పవిత్ర ఖుర్‌ఆన్‌ను నేర్పించడం కోసం మక్కాలోనే వదిలివేశారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పుట 265, ముఆజ్ బిన్ జబల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 1990)(ఫ్రాంగ్ సీరత్, పుట 109, జవాహిర్ అకాడమి పబ్లికేషన్స్)

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి తబూక్ యుద్ధంలో పూర్తి శక్తి సామర్ధ్యములతో పాల్గొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజిను గూర్చి అడుగగా, ఆ సమయంలో హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజి మదీనాలోనే ఉండిపోయారు. బనూ సల్మాకు చెందిన ఒక వ్యక్తి వారిని గూర్చి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద చెడుగా మాట్లాడారు, అందుకు హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఆ

వ్యక్తిని హెచ్చరిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మేము వారిలో కేవలం మంచి లక్షణాలనే చూశాము గాని ఎలాంటి చెడు అలవాట్లను చూడలేదు అని సమాధానం ఇచ్చారు. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ హదీస్ కఅబ్ బిన్ మాలిక్... హదీస్ 4418) ఇవి వారి ఉన్నత లక్షణాలు. ఎవరి వెనకాల కూడ వారిని గూర్చి చెడుగా మాట్లాడకూడదు.

ఖతాదహ్ ఇలా తెల్పినారు: హజ్రత్ అనస్ రజి ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అన్సార్‌కు చెందిన నలుగురు వ్యక్తులు ఖుర్‌ఆన్‌ను కూర్పు చేశారు. వారిలో హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్‌రజి, మరియు హజ్రత్ అబూ జైద్‌రజి లు గలరు. హజ్రత్ అబూ జైద్ రజి హజ్రత్ అనస్ రజిగారికి పిన్నాన్న అవుతారు. (సహి ముస్లిం కితాబ్ ఫజాయిల్, బాబ్ మన్ ఫజాయిల్ ఉబై బిన్ కఅబ్... హదీస్ 2465).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ రజియల్లాహు తాలా ఈ విధముగా ఉల్లేఖించారు: నలుగురు వ్యక్తుల నుండి ఖుర్‌ఆన్‌ను నేర్చుకోండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఆ నలుగురు వ్యక్తులు ఇబ్నే మస్‌వూద్‌రజి, అబూ హుజైఫా సేవకుడైన సాలిం రజి మరియు ఉబై బిన్ కఅబ్ రజి, ముఆజ్ బిన్ జబల్ రజి. (సహి బుఖారి, కితాబ్ మనాకిబుల్ అన్సార్, బాబ్ మనాకిబ్ ముఆజ్ బిన్ జబల్, హదీస్ 3806).

ఇది బుఖారికి చెందిన హదీస్ గతంలో కూడ దీనిని నేను వినిపించాను. హజ్రత్ కఅబ్ రజిప్రస్తావనలో ఈ విషయాన్ని తెలియజేయడం జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విషయాన్ని కొంత వివరణాత్మకముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్‌ఆన్‌ను నేర్పించుటకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. వీరు ఖుర్‌ఆన్ మొత్తాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కంఠస్తం చేసి ఆ తరువాత ఇతరులకు నేర్పించేవారు. ఈ నలుగురు ప్రఖ్యాత ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందారు. వీరి ప్రథమ బాధ్యత ఏమిటనగా వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఖుర్‌ఆన్‌ను నేర్చుకొని ఇతరులకు ఖుర్‌ఆన్ షరీఫ్‌ను నేర్పించాలి. వారి ఆధ్వర్యంలో అనేక మంది అనుచరులు కూడ ఉన్నారు. వారు కూడ ఇతరులకు ఖుర్‌ఆన్ మజీద్‌ను నేర్పించేవారు. ఆ నలుగురు ప్రముఖ ఉపాధ్యాయుల పేర్లు ఈ విధముగ గలవు: అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌రజి, సాలిం మౌలా అబి ఉజైఫా రజి, ముఆజ్ బిన్ జబల్ రజి, ఉబై బిన్ కఅబ్ రజి. వీరిలో మొదటి ఇరువురు ముహాజిర్లు కాగా, తదుపరి ఇరువురు అన్సార్‌లు. వృత్తి పరంగా చూసినచో అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజిఒక కూలి, సాలిం రజి ఒక స్వతంత్ర బానిస, ముఆజ్ బిన్ జబల్ రజి, ఉబై బిన్ కఅబ్ రజి మదీనాలోని ప్రముఖ సంపన వర్గానికి చెందిన వారు. ఒక విధముగా చూసినచో అన్ని వర్గాల వారిని దృష్టియందుంచుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా వర్గాల వారికి ఖుర్‌ఆన్‌ను నేర్పించుటకు ఖుర్‌ఆన్ పండితులను నిర్ణయించారు. హదీస్‌లో ఈ విధముగా గలదు, ఖుజుల్ ఖుర్‌ఆన మిన్ అర్బఅతిన్ (మిన్) అబ్దుల్లాహి బిన్ మస్‌వూదిన్ వ సాలిమిన్ వ ముఆజ్ బిన్ జబలిన్ వ ఉబై బిన్ కఅబిన్ అనగా ఖుర్‌ఆన్‌ను నేర్చుకోవాలను కునే వారు అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి, సాలి రజి, ముఆజ్ బిన్ జబల్ రజి, ఉబై బిన్ కఅబ్ రజిల వద్ద నేర్చుకోగలరు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపేవారు.

ఈ నలుగురు ప్రముఖులు ఖుర్‌ఆన్ మొత్తాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నేర్చుకున్నారు. వీరు హుజూర్ (స)కు ఖుర్‌ఆన్‌ను వినిపించి తమ తప్పిదాలను చక్కదిద్దుకున్నారు. వీరే కాకుండా అనేక మంది అనుచరులు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రత్యేక్షముగా ఖుర్‌ఆన్‌లోని కొన్ని అధ్యాయాలను నేర్చుకున్నవారు కూడ గలరు. ఈ క్రమంలోనే ఒక కథనము ఈ విధముగా గలదు. ఒకసారి అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఒక పదాన్ని క్రొత్త ఉచ్చరణతో చదువుచుండగా హజ్రత్ ఉమర్ రజి వారిని నిలువరించి, అలా చదవకూడదు, ఇలా చదవాలి అని సూచించారు. అందుకు అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి లేదు లేదు నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలానే నేర్పించారు అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుక వెళ్ళి, వీరు ఖుర్‌ఆన్‌ను తప్పుడు ఉచ్చరణలో చదువుచున్నారు అని విన్నవించుకున్నారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఖుర్‌ఆన్‌ను చదివి వినిపించుము అని ఆదేశించగా, వారు చదివి వినిపించారు. వారి నుండి విన్నతరువాత ఇతడు సరైన విధముగానే చదువుచున్నాడు కదా! అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! అలా అయినచో మరి మీరు నాకు ఆ పదాన్ని మరొక విధమైన ఉచ్చరణతో నేర్పించారు కదా! అని అడుగగా, ఆ విధానము కూడ సరైనదే అని తెలిపారు. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా కేవలం ఈ నలుగురు అనుచరులే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ప్రత్యక్షముగా ఖుర్‌ఆన్‌ను నేర్చుకోవడమే గాకుండా ఇతర అనుచరులు కూడ కొన్ని కొన్ని అధ్యాయాలను నేర్చుకున్నారని తెలుస్తుంది. కావున నాకు ఈ విధముగా నేర్పించారు కదా! అని హజ్రత్ ఉమర్ రజి అడిగిన విధానాన్ని చూసినచో హజ్రత్ ఉమర్ రజి కూడ ప్రత్యక్షముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖుర్‌ఆన్‌ను నేర్చుకున్నారు అని అర్ధమవుతుంది. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 427-428).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: నా సమాజంలో నుండి నా సమాజంపై ఎక్కువ దయాదక్షణ్యాలు చూపించువారు హజ్రత్ అబూబకర్ రజి, (నా సమాజంలో నుండి నా సమాజంపై ఎక్కువ దయాదక్షణ్యాలు చూపించు వారు హజ్రత్ అబూబకర్ రజి,) అల్లాహ్ ధర్మ విషయంలో వారిందరిలో పటిష్టముగా వ్యవహరించువారు హజ్రత్ ఉమర్ రజి. అందరి కన్న ఎక్కువ మొహమాటంగా ఉండేవారు హజ్రత్ ఉస్మాన్‌రజి. అందరి కంటే ఎక్కువ న్యాయబద్ధముగా తీర్మాణం చేయువారు అలీ బిన్ అబూ తాలిబ్ రజి, వారందరిలో అందరి కంటే ఎక్కువ ఖుర్‌ఆన్ పరిజ్ఞానం గలవారు ఉబై బిన్ కఅబ్ రజి, వారందరిలో ఎక్కువగా హలాల్ (సమ్మతీయం) హరామ్ (నిషేదితా)లను గూర్చి తెలిసినవారు ముఆజ్ బిన్ జబల్ రజి, వారందరిలో ఎక్కువగా విధి విధానలను గూర్చి తెల్సినవారు జైద్ బిన్ సాబిత్ రజిలు. మరల హుజూర్ ఇలా తెల్పినారు: వినండి! ప్రతి సమాజంలో ఒక న్యాసుడు ఉంటాడు. ఈ సమాజానికి న్యాసుడు అబూ ఉబైదహ్ బిన్ జరహ్ రజి. (సునన్ ఇబ్నే మాజా, కితాబ్ ఇఫ్తతహల్ కితాబు ఫిల్ ఈమాని వఫజాయిలు స్సహాబతు వల్ ఇల్మ్, బాబ్ ఫజాయిల్ ఖబాబ్, హదీస్ 154)

ఈ కథనము గతంలో కూడ ఇంచు మించుగా ఈ విధముగానే ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అబూబకర్ రజి చాలా మంచి వ్యక్తి, ఉమర్ రజి చాలా మంచి వ్యక్తి, అబూ ఉబైదహ్ బిన్ జరహ్ రజి చాలా మంచి వ్యక్తి, ఉస్తైద్ బిన్ హుజైర్ రజి చాలా మంచి వ్యక్తి, సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమస్ రజి చాలా మంచి వ్యక్తి, ముఆజ్ బిన్ జబల్ రజి చాలా మంచి వ్యక్తి, ముఆజ్ బిన్ అమర్ బిన్ జమూహ్ రజి చాలా మంచి వ్యక్తి. ఇది మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు

చెందిన కథనము. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, ముసన్నిద్ అబూ హురైరహ్, సంపుటి 3, పుట 502, హదీస్ 9421, ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1998).

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఇలా ఉల్లేకించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు వారి చేతిని పట్టుకొని ఇలా అన్నారు. ఓ ముఆజ్! రజి నిశ్చయముగా నేను నీపట్ల ప్రేమను కల్గియున్నాను. అందుకు హజ్రత్ ముఆజ్ రజి ఓ రసూలుల్లాహ్! నా తల్లి దండ్రులు మీకు అంకితం అగుదురు గాకా!, నేను కూడ మీ పట్ల అభిమానాన్ని కల్గియున్నాను అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు: ఓ ముఆజ్! రజి ప్రతి నమాజ్ తరువాత నీవు ఈ విధముగా స్మరించుకొనుము. ఈ స్మరణను వదిలివేయకుము. అల్లాహుమ్మ అఇన్నిఅలా జిక్‌రికా వ షుక్‌రికా వ హుస్‌ని ఇబాదతిక. అనగా ఓ నా అల్లాహ్! నిన్ను స్మరించుకొనుటకు, నీకు కృతజ్ఞతలు తెలుపు విషయంలో, నా ప్రార్థనలలో భక్తిపారవశ్యంలు కల్గుటకు నాకు సహాయం చేయుము. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, ముసన్నిద్ ముఆజ్ బిన్ జబల్ , సంపుటి 7, పుట 308, హదీస్ 22470, ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1998).

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: స్వర్గపు ద్వారములలో ఒక ద్వారమును గూర్చి మీకు తెలుపనా? అని అడుగగా, హజ్రత్ ముఆజ్ రజి ఓ రసూలుల్లాహ్ ! తప్పక తెలుపుము అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం లా హౌలా వలా ఖువ్వత ఇల్లాబిల్లాహి ను ఎక్కువగా పఠించగలరు అని తెల్పినారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, ముసన్నిద్ ముఆజ్ బిన్ జబల్ , సంపుటి 7, పుట 374, హదీస్ 22450, ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1998).

హజ్రత్ ముఆజ్ రజి మరల ఇలా తెల్పినారు: వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను శ్రేష్ఠమైన విశ్వాసంను గూర్చి అడిగి తెలుసుకోగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పినారు: శ్రేష్ఠమైన విశ్వాసం అనగా, నీవు అల్లాహ్ ప్రీతి కొరకే ఇతరును ప్రేమించుము, అల్లాహ్ ప్రీతి కొరకే ఇతరును ద్వేషించుము. మీ నోటితో అల్లాహ్ నామమును అధికముగా స్మరించుము. అందుకు ఇవియే గాకుండా మరేమి ఉన్నాయి ఓ రసూలుల్లాహ్! అని హజ్రత్ ముఆజ్ రజి మరల ప్రశ్నించగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ కొరకు ఇష్టపడుదానినే నీవు ఇతరుల కొరకు ఇష్టపడుము, (నీకు ఇష్టమైన వాటినే ప్రజల కొరకు ఇష్టపడుము.) నీ కొరకు అయిష్టపడు వాటిని ఇతరుల కొరకు కూడ అయిష్టపడుము అని తెల్పినారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, ముసన్నిద్ ముఆజ్ బిన్ జబల్ , సంపుటి 7, పుట 385, హదీస్ 22481, ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1998).

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ముఆజ్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు నమాజ్ సలుపేవారు, ఆపై వారు తమ తెగవారి వద్దకు చేరుకొని వారికి నమాజ్ చదువించేవారు. (సహి బుఖారి, కితాబుల్అజాన్, బాబ్ ఇజా సల్లి సుమ్మ ఇమా ఖౌమన్, హదీస్ 711).

ముందుగా మస్జిద్-ఏ- నబ్వీకి వచ్చి స్వయముగా నమాజ్ చదువేవారు, ఆ తరువాత తమ వారికి తమ వీధిలో నమాజ్ చదువించే వారు, ఇది బుఖారికి చెందిన కథనము. హజ్రత్ జాబిర్ రజి ఇలా తెల్పినారు: హజ్రత్ ముఆజ్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి నమాజ్ చదువేవారు, ఆ తరువాత తమ వీధిలోకి వెళ్ళి తమ ప్రజలకు నమాజ్ చదువించేవారు. ఒక రోజు రాత్రి వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఇషా నమాజ్ చదివారు, ఆ తరువాత వారు తమ వీధి ప్రజల వద్దకు చేరుకొని వారికి ఇమామత్ చేయించారు. ఆ సమయంలో వారు బఖ్రాహ్ అధ్యాయమును పఠించడం ప్రారంభించారు. అందుకు వారిలో నుండి ఒక వ్యక్తి సలాం తిప్పి, వేరుగా వెళ్ళి స్వయముగా నమాజ్ చదువుకొనెను. పెద్ద పెద్ద అధ్యాయములు ప్రారంభించారని గ్రహించి సలాంలు తిప్పి, వారి నుండి వేరుగా వెళ్ళి నమాజ్ చదువు కోసాగెను. అందుకు వారిలో కొందరు వారితో ఓ వ్యక్తి! నీవు దాంబికత్వమును అవలంబించుచున్నావా?అని ప్రశ్నించారు. మరి కొందరు ఒక్కొక్క విధముగా మాట్లాడుతూ నీవు నమాజ్‌ను ఎందుకు విడిచావు?, నీవు సామూహిముగా నమాజ్‌ను సలుపకుండా ఒంటరిగా నమాజ్‌ను సల్పుచున్నావు?, నీవు దాంబికుడివా? అని ప్రశ్నించారు. అందుకు ఆ వ్యక్తి నేను దాంబికుడిని కాదు, దేవుని ప్రమాణం నేను దాంబికుడిని కాదు, నేను తప్పకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని నేను ఇలా ఎందుకు చేశాను? అనే విషయాన్ని హుజూర్ (స)కు తెలియజేస్తాను అని సమాధానం ఇచ్చారు. ఒకవేళ నేను దాంబికుడినే అయినచో నేను దాచుకునేవాడిని, నేను తప్పకుండా ఈ విషయాన్ని గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయుదును అని తెల్పుచూ ఆ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! మేము ఒంటెలపై నీళ్ళు అమ్ముకునేవారము. అనగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఒంటెలపై నీళ్ళను త్రీసుకెళ్ళుతాము. ప్రజల ఇళ్ళకు నీటిని సరఫరా చేస్తాము. అలా రోజు మొత్తం మేము పనులు చేసుకుంటాము. కాని హజ్రత్ ముఆజ్ రజి మీతో పాటు ఇషా నమాజ్ చదువుకొని మా వద్దకు వచ్చి బఖ్రాహ్ అధ్యాయాన్ని ప్రారంభిచారు. మీతో ఇషా నమాజ్ చదువుకొని మా వీధికి వచ్చారు, ఆపై మా వీధి ప్రజలకు ఇషా నమాజ్ చదువించడం ప్రారంభించారు అని విన్న వించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఆజ్ రజిను చూస్తూ, ఓ ముఆజ్! రజి నీవు ప్రజలను పరీక్షలో పడవేయు చున్నవా?, నీవు ప్రజలను ఎందుకు ఇబ్బందులకు గురి చేయుచున్నావు?. ప్రజలను పరీక్షించకుము అని హెచ్చరిస్తూ, ఆపై ఇలా సూచించారు. మీరు ఇషా నమాజ్‌లలో ఈ సూరాహ్‌లనే పఠించండి అని రెండు సార్లు తెలిపారు. మరల హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) ఇలా తెలిపారు: వశ్శంసి వజ్జుహాహా- వజ్జుహా మరియు వల్లైలి ఇజా యఘ్షా-సబ్బె ఇస్మ రబ్బికల్ ఆలా మొ॥ సూరాహ్‌లనే పఠించండి అని నాలుగు సూరాహ్‌లను నేర్పించారు. ఇది సహి ముస్లింకు చెందిన కథనము.

(సహి ముస్లిం, కితాబు స్వలాతు, బాబుల్ ఖరాఅ ఫిల్ ఇషాఅ, హదీస్ సంఖ్య 465).

బుఖారిలో మరొక కథనము ఈ విధముగా గలదు: హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి రజి ఈ విధముగా ఉల్లేఖించారు: ఒక వ్యక్తి తన ఒంటెలపై నీళ్ళ తొట్టిని తీసుకొని ఎదురుగా వస్తున్నాడు, అప్పటికే చీకటి పడింది. దైవికముగా ఆ సమయంలో అతడు హజ్రత్ ముఆజ్ రజి నమాజ్ చదువించు చుండగా చూశారు. మస్జిద్‌లో నమాజ్ కొనసాగుతుంది, వారు ఇమామత్ చేయించుచున్నారు. వారు తమ ఒంటెలను కూర్చోబెట్టి హజ్రత్ ముఆజ్ రజి చదువించుతున్న నమాజ్‌లో పాల్గొన్నారు. ఆ నమాజ్‌లో హజ్రత్ ముఆజ్ రజి బఖ్రాహ్ లేదా నిసా అధ్యాయమును ప్రారంభించగా ఆ వ్యక్తి నమాజ్‌ను చదువడం వదిలి వేశాడు. ఇలా వ్యవహరించడం వలన హజ్రత్ ముఆజ్ రజికు బాధ కల్గింది అనే విషయం ఆ వ్యక్తికి తెలిసింది. అందుకు ఆ ఒంటెలపై నీళ్ళను అమ్ముకునే వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హజ్రత్ ముఆజ్ రజిపై ఫిర్యాద్ చేశారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడుసార్లు ఓ ముఆజ్ ! నీవు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నావు. ఎందుకు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నావు?. ఇంత పెద్ద పెద్ద సూరహ్‌లను చదువుతూ ప్రజలను ఎందకు ఇబ్బందులకు గురి

చేస్తున్నావు?, నీవు ఎందుకు సబ్బె ఇస్మ రబ్బికల్ అలా లేదా వశ్శంసి వజ్జుహాహ మరియు వల్లైలి ఇజా యఘ్షా లను చదవడం లేదు. నీ వెనకాల వృద్దులు, పేదవారు, తొందరగా వెళ్ళువారు నమాజ్ సల్పుతుంటారు కదా! అని మందలించారు. నేను ముందుగా తెల్పినట్లు ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి కితాబుల్ అజాన్ , బాబ్ మన్ షికా ఇమామ ఇజా తూల, హదీస్ 705).

నమాజ్‌లో చిన్న చిన్న సూరహ్‌లు చదవాలని ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజికు సూచించిన సూచనల విషయంను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సూరహ్ ఆలా, సూరహ్ ఘాషియ, సూరహ్ ఫజర్ వంటి ఇతర సూరహ్‌లను సాధారణముగా ఫర్జ్ నమాజ్‌లలో చదువుటకు అధికముగా ఇష్టపడేవారు. నిసాయి జాబిర్‌తో ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజవ ఒకసారి నమాజ్ చదువించుచుండగా ఒక వ్యక్తి వారి నమాజ్‌లో పాల్గొన్నారు. హజ్రత్ ముఆజ్ రజి నమాజ్‌ను చాలా పెద్దగా చదువించడం ప్రారంభించారు. మరి కొన్ని కథనాలలో వారు ఆలే ఇమ్రాన్ లేదా నిసాకు చెందిన అధ్యాయమును పఠించారని గలదు. అలా నమాజ్ ఎక్కువ సమయం చదువించుచుండగా ఆ వ్యక్తి ఆ నమాజ్‌ను వీడి మరోక కోణంలో వేరుగా స్వయముగా నమాజ్ చదువుకొని అక్కడి నుండి వెళ్ళిపోయాడు. నమాజ్ పూర్తి అయిన తరువాత ఒక వ్యక్తి ఈ విషయాన్ని హజ్రత్ ముఆజ్ రజికు తెలిపారు. మీరు నమాజ్ చదువించుచున్నప్పుడు ఒక వ్యక్తి వచ్చి మీ నమాజ్‌లో పాల్గొన్నాడు, కాని మీరు నమాజ్‌ను ఎక్కువ సమయం చదువించే వరకు అతడు మీ నమాజ్ నుండి వేరుగా వెళ్ళిపోయి, ప్రక్కకు నమాజ్ చదువుకొని వెళ్ళిపోయాడు అని తెల్పినాడు. అందుకు హజ్రత్ ముఆజ్ రజి బహుశా అతడు దాంబికుడై ఉండవచ్చును అని అన్నారు. ఆపై ఈ విషయాన్ని గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. ఇక్కడ హజ్రత్ ముఆజ్ రజి స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెల్పినట్లు గలదు. వారు ఇలా తెల్పినారు: ఓ రసూలుల్లాహ్! నేను నమాజ్ చదువించుచున్నాను. నా వెనకాల ఫలాన వ్యక్తి వచ్చి నమాజ్‌లో పాల్గొన్నాడు. కాని నేను నమాజ్ ఎక్కువ సమయం చదువించడం వలన ఆ వ్యక్తి నేను చదువించుచున్న నమాజ్ నుండి వేరుగా వెళ్ళి స్వయముగా నమాజ్ చదువుకొని వెళ్ళిపోయాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ వ్యక్తిని గూర్చి ఫిర్యాదు చేసిన విషయం తెలియగానే ఆ వ్యక్తి వెంటనే హుజూర్ (స) సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నాడు. ఓ రసూలుల్లాహ్! నేను అక్కడికి చేరుకునే సరికి వీరు నమాజ్ చదువించుచున్నారు. కావున నేను కూడ వారితో పాటు నమాజ్‌లో పాల్గొన్నాను. కాని వారు చాలా పెద్ద పెద్ద సూరహ్‌లను చదువుచున్నారు. మేము పనులు చేసుకుంటూ జీవితం కొనసాగి స్తుంటాము. నా ఒంటే గడ్డి లేకుండానే నిలబడి యున్నది. అందుకోసమే నేను నమాజ్‌ను వీడి మస్జిద్‌లో మరో కోణంలో స్వయముగా నమాజ్ చదువుకొని వెళ్ళిపోయాను, ఆ తరువాత ఇంటికి వెళ్ళి ఒంటెకు గడ్డి వేసుకున్నాను అని సమాధానం ఇచ్చారు. ఈ సమాధనం విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ రజి పట్ల అసంతృప్తిని వ్యక్త పరిచారు. ఆపై వారితో ఇలా అన్నారు. ముఆజ్ నీవు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నావా?. నీవు సబ్బె ఇస్మ రబ్బికల్ ఆలా, వశ్శంస్ వజ్జుహాఅ వల్ ఫజర్ మరియు వల్లైలి ఇజా యఘ్షా సూరహ్‌లను చదవడంలో నీకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? అని ప్రశ్నించారు. నీవు ఇలాంటి చిన్న చిన్న సూరహ్‌లను ఎందుకు చదువించలేదు. ఎందుకు పెద్ద పెద్ద సూరహ్‌లను చదువించావు? అని మందలించారు. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి సూరహ్‌లను మధ్య స్థాయి కల్గిన సూరహ్‌లుగా భావించేవారు. ప్రత్యేక సమయాలలో మానవులు పెద్ద పెద్ద సూరహ్‌లు చదువవచ్చును. కాని అనారోగ్యముగా ఉన్నప్పుడు, ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు చిన్న చిన్న సూరహ్‌లను కూడ చదువవచ్చును. కాని సాధారణముగా బయటికి చదువుచూ నమాజ్ చదువించే సమయంలో చదువునట్టి సూరహ్‌లు మాత్రం పైన పేర్కొనబడినవే. (తఫ్సీరే కబీర్, సంపుటి 8, పుట 479, తఫ్సీర్ సూరహ ఫజర్)

మొత్తానికి ఇక్కడ గుర్తుపెట్టుకోవలసిన విషయం ఏమిటనగా కేవలం ఈ నాలుగు సూరహ్‌లనే చదవాలని ఇక్కడి ఉద్దేశం కాదు. సామూహిక నమాజ్‌లు సల్పుచున్నప్పుడు పెద్ద పెద్ద సూరహ్‌లు కాకుండా ఇలాంటి సూరహ్‌లను చదవాలని ఒక ప్రాథమిక ప్రమాణంగా వీటిని నిర్ణయించడం జరిగింది. కాని పరిస్థితులకు అనుగుణముగా, వారు వారు కంఠస్తం చేసిన విధముగా చదువించవచ్చును. కొందరికి కేవలం చిన్న చిన్న సూరహ్‌లే గుర్తుంటాయి. కాని కొన్ని సందర్భాలలో వారినే నమాజ్ చదువించమని కోరడం జరుగుతుంది. అలాంటి సమయంలో వారు ఆ చిన్న చిన్న సూరహ్‌లను కూడ చదువించవచ్చును. కాని సామూహికముగా చదువించు నమాజ్‌లో పెద్ద పెద్ద సూరహ్‌లు చదువించకూడదు అనేది ప్రామాణికం. ఎందుకనగా వివిధ రకాల ప్రజలు నమాజ్‌లో పాల్గొంటారు. వృద్దులు, అనారోగ్యంతో ఉన్నవారు, పనులకు వెళ్ళేవారు కూడ ఉంటారు.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఈ విధముగా తెలియజేస్తున్నారు. నేను ఒంటెపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనక కూర్చోని ఉన్నాను. హుజూర్ మరియు నా మధ్యలో ఒంటెపై గల కజావా ఉన్నది. హుజూర్ (స) ఓ ముఆజ్ బిన్ జబల్! రజి అని పిలువగా, ఇక్కడే ఉన్నాను, ఇది నా అదృష్టం ఓ దైవ ప్రవక్త !అని సమాధానం ఇచ్చాను. మరల కొద్ది దూరం ప్రయాణం చేశాక ఓ ముఆజ్ బిన్ జబల్! అని మరల పిలిచారు. ఇక్కడే ఉన్నాను ఓ దైవ ప్రవక్త, ఇది నా అదృష్టం అని మరల సమాధానం ఇచ్చాను. మరల కొద్ది దూరం నడిచాక ఓ ముఆజ్ బిన్ జబల్! అని మరల హుజూర్ (స) పిలిచారు. అందుకు నేను ఇక్కడే ఉన్నాను ఓ దైవ ప్రవక్త, ఇది నా అదృష్టం అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ (స) దేవుని దాసులపై ఏ ఏ హక్కులు ఉన్నాయో మీకు తెలుసునా? అని ప్రశ్నించగా, అల్లాహ్ మరియు అతని ప్రవక్తయే బాగుగా ఎరుగుదురు అని నేను సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు: దాసులకు దేవునిపై ఉన్నటు వంటి హక్కులు ఏమిటనగా, దాసులు అల్లాహ్‌ను ఆరాధించవలెను. దేవుని దాసుల హక్కు ఏమిటనగా, వారు దేవున్ని ఆరాధించాలి. అనగా భక్తులు అల్లాహ్‌ను ఆరాధించాలి. ఎవరిని కూడ అతనికి సమానులుగా చేర్చకూడదు అని తెల్పి, మరల హుజూర్(స)

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

కొంత దూరం నడిచారు. ఆ తరువాత మరల ఓ ముఆజ్ బిన్ జబల్! అని పిలిచారు. అందుకు నేను ఇక్కడే ఉన్నాను ఓ దైవ ప్రవక్త!, ఇది నా అదృష్టం అని సమాధానం ఇచ్చాను. అందుకు హుజూర్ (స) దాసులపై అల్లాహ్‌కు ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలుసా? అని ప్రశ్నించారు. ముందుగా అల్లాహ్ హక్కు దీనిని దాసులు చెల్లించాలి, ఆ తరువాత అతని దాసుల హక్కు. కావున దేవుని మాటలను విశ్వసించి, దేవుని హక్కులను నెరవేర్చిన దాసులకు ఎలాంటి హక్కులు ఉంటాయి?. అందుకు నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్తయే బాగుగా ఎరుగుదురు అని సమాధానం ఇచ్చాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దాసులను శిక్షించకూడదు అని సమాధానం ఇచ్చారు. అనగా దేవుని ఆదేశాలను ఆచరించువారిని దేవుడు శిక్షించకూడదు. ఇదే దాసుల హక్కు. ఇది ముస్లింకు చెందిన కథనము.

(సహి ముస్లిం, కితాబుల్ ఈమాన్, బాబ్ అద్దలీల్ అలా మన్ మాత అలత్తౌహీద్.. హదీస్ 30).

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి మరల ఇలా తెలిపారు: నేను ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ప్రయాణం చేస్తున్నప్పుడు నేను హుజూర్ (స) సమీపంనకు చేరుకున్నాను. మేము నడుచుకుంటూ వెళ్ళుచున్నాము. అప్పుడు నేను ఓ రసూలుల్లాహ్! నన్ను స్వర్గమునకు తీసుకవెళ్ళునట్టి మరియు నరకం నుండి దూరం చేయబడునట్టి ఏదేని ఒక సత్కార్యమును గూర్చి తెలుపగలరా? అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు చాలా మంచి ప్రశ్నను అడిగావు అని కొనియాడుతూ ఇలా సమాధానం ఇచ్చారు: ఎవరి కోసమైతే అల్లాహ్ తాలా సౌలభ్యాన్ని కల్పించునో వారికే ఈ ఆచరణ సులువుగా ఉంటుంది. మరల ఇలా తెలిపారు: అల్లాహ్‌ను ఆరాధించండి, అతనికి ఎవరిని సమానులుగా చేయకండి. నమాజ్‌లు సలుపండి, జకాత్‌లు చెల్లించండి. రమజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టండి, ఖానా కాబా యాత్రలు చేయండి. మరల ఇలా తెలిపారు: మీకు లాభంను చేకూర్చునట్టి విషయాలను గూర్చి తెలుపకూడదా?, ఈ విషయాన్ని తెలియజేస్తూ మరల హుజూర్ (స) ఇలా తెలిపారు: నేను మీకు లాభములను చేకూర్చునట్టి ద్వారములను గూర్చి తెలియజేయుదును. ఉపవాసం ఢాలు వంటిది. నీరు నిప్పును చల్లాచర్చినట్లుగా ధానధర్మాలు పాపాలను కడిగివేయును. మధ్య రాత్రి వేళ మానవుడు నమాజ్ సలుపడం, అనగా తహజ్జుద్ నమాజ్ సలుపడం. ఆ తరువాత మరల హుజూర్ (స) ఈ సూక్తిని చదివి వినిపించారు.

తతజాఫి జునూబుహుం అనిల్‌మజాజిఇ యద్ఊన రబ్బహుం ఖౌఫన్ వ తమఅన్ వ మిమ్మా రజఖ్‌నాహుం యున్‌ఫిఖూన్ ఫలా తఅలము నఫ్సి మా ఉఖ్ఫియ లహుం మిన్ ఖుర్రతి అయునిన్ జజాఅన్ బిమాకాను యఅమలూన్.

అనగా వారు పక్కలో నుండి లేస్తారు, ఆపై వారు తమ సంరక్షకుడిని భయంతో ఆకాంక్షతో ఆర్జిస్తారు. తతజాఫి జునూబుహుం అనిల్‌మజాజిఇ యద్ఊన రబ్బహుం ఖౌఫన్ వ తమఅన్. మేము వారికి అనుగ్రహించిన దానిలో నుండి వారు ఖర్చు చేయుదురు. వారు ఆచరించు దానికి ప్రతిఫలముగా కన్నులు చల్లదనానికి చెందిన ఏ విషయం దాచి పెట్టబడినదో ఏ ప్రాణి కూడ ఎరుగదు.

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

మరల హుజూర్ (స) నేను ఆ సత్కార్యములన్నింటి కంటే గొప్పది మరియు ఉన్నతమైనది ఒక స్థంభం వంటి దానిని గూర్చి మీకు తెలుపకూడదా? అని ప్రశ్నించారు. ఆ సత్కార్యము జిహాద్ అని సమాధానం ఇచ్చారు. మరల ఇలా తెల్పినారు: అన్నింటికి మూలాధారమైన విషయమును గూర్చి మీకు తెలుపకూడదా? అనగా మూలము, అన్ని వస్తువులు దాని చుట్టే తిరుగుతుంటాయి అని అడుగగా, తప్పకుండా చెప్పండి ఓ దైవ ప్రవక్తా! అని వేడుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నాలుకను పట్టుకొని ఇలా అన్నారు. దీనిని అదుపులో పెట్టుకోండి, నాలుకను పట్టుకొని దానిని అదుపులో పెట్టుకొమ్మని తెల్పినారు. అందుకు నేను ఓ దైవ ప్రవక్తా! సల్లల్లాహు అలైహి వసల్లం మేము దీనితోనే మాట్లాడుతున్నందుకు దీనిని అనుసరించే మాకు ప్రతిఫలము ఉంటుందా? అని ప్రశ్నించాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు మంచి జరుగును గాకా!, ఓ ముఆజ్! ప్రజలను బొక్కబోర్లా నరకంలో పడవేయదు. కాని వారి నాలుకల ద్వారా కోసిన పంటలకు ప్రతిఫలము మాత్రమే. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ ఫితన్, బాబ్ కఫ్ఫ లిస్సాన్ ఫిల్ ఫితునతు, హదీస్ 3973)

అనగా మీరు మీ నాలికతో మాట్లాడిన మాటలకే. మాటలతో ఇతరులను గాయపర్చినప్పుడు, లేదా ఇతరుల మనోభావాలను దెబ్బతీసినట్లు మాట్లాడినప్పుడు, అలజడులకు కారణమయ్యే మాటలు, వాటి వలన ఉద్భవించే అనేక చెడు విషయాలు, నాలుక చెడు మాట్లాడుతున్నప్పుడు, చెడుకు కారణమగుచున్నప్పుడు, నోటి ద్వారా పలుకే చెడు పదాలు మానవుడిని నరకంలో బొక్కబోర్లా పడేస్తాయి. అందుకే నాలుకను అదుపులో పెట్టుకోండి, దానితో మంచిని మాత్రమే మాట్లాడుటకు ప్రయత్నించగలరు.

హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కాలంలో మరియు హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ఫత్వాలు ఇచ్చేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 265, ముఆజ్ బిన్ జబల్ రజి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ముహమ్మద్ బిన్ సహల్ బిన్ అబూ ఖైస్మా తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ముహాజిర్ల నుండి ముగ్గురు, అన్సార్‌ల నుండి ముగ్గురు వ్యక్తులు ఫత్వాలు ఇచ్చేవారు. వారు హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 267, బాబ్ అహలుల్ ఇల్మ్ వల్ ఫత్వా మిన్ అస్‌హాబి రసూలుల్లాహ్ (స) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

అబ్దుర్రహ్మాన్ బిన్ ఖాసిం తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ అబూబకర్ రజికు ఏదేని విషయంలో సలహా తీసుకోవలసి వచ్చినచో వారు అన్సార్ మరియు ముహాజిర్లలోని ధర్మశాస్త్ర పండితులను, సలహాదారులను పిలిపించుకునే వారు. అప్పుడు హజ్రత్ ఉమర్‌రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజిజిను పిలిపించే వారు. వీరందరు అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఫత్వాలు ఇచ్చేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 267, బాబ్ అహలుల్ ఇల్మ్ వల్ ఫత్వా మిన్ అస్‌హాబి రసూలుల్లాహ్ (స) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

అనగా ఫత్వా కమిటి సభ్యులు అని అర్థం. లేదా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేర్చుకున్న విద్యను అనుసరించి వారికి

ఫత్వాలు ఇచ్చే అధికారాలను కల్పించి ఉండవచ్చును.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి హజ్రత్ అబూబకర్ కాలంలో సిరియాకు వెళ్ళిపోయారు. అక్కడే స్థిరపడిపోయారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి సిరియాకు ప్రస్థానం చేయుచున్నప్పుడు హజ్రత్ ఉమర్ రజి వారితో మీ ప్రస్థానం మదీనా మరియు మదీనా ప్రజలకు, ఫిఖ్హా మరియు ఇతర విషయాలలో సలహాలు తీసుకొను వారందరికి తీరని లోటును కల్పిస్తుంది అని అన్నారు. ప్రజలకు వారి అవసరం ఉన్నందున వారిని అడ్డుకొమ్మని హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజికు సలహా ఇచ్చారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఒక వ్యక్తి అమరత్వంను కోరుకుంటూ వెళ్ళాలని నిశ్చయించుకున్నప్పుడు అతనిని మనం ఎలా అడ్డుకోగలము? అని దాటవేసారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి "దేవుని ప్రమాణం! మానవునికి మంచంపై కూడ అమరత్వం లభిస్తుంది కదా!" అని అన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 265, బాబ్ అహలుల్ ఇల్మ్ వల్ ఫత్వా మిన్ అస్హాబి రసూలుల్లాహ్ (స) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

సూర్ బిన్ యజీద్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి రాత్రి వేళలో తహజ్జుద్ నమాజ్‌కు మేల్కొన్నప్పుడు ఈ దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! కన్నులు నిద్రపోతున్నాయి. నక్షత్రాలు తళ్ళుక్కుతళ్ళుక్కు మంటున్నాయి. నీవు స్థిరముగా, సజీవముగా ఉండేవాడివి. ఓ అల్లాహ్! స్వర్గపు ఆకాంక్ష నాలో అలసత్వముగా ఉన్నది. నరకం నుండి పారిపోవుటలో నేను బలహీనుడిని, బద్ధకస్తుడిని. ఓ అల్లాహ్! ప్రళయ దినమున నాకు తిరిగి ఇచ్చుటకు నా కొరకు మార్గదర్శకంను నిర్ణయించుము. నిశ్చయముగా నీవు వాగ్దాన భంగం చేయువాడవు కాదు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 5, పుట 188, ముఆజ్ బిన్ జబల్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003).

ఎంతటి భయ భక్తిగల స్థితి వీరిది.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ముఆజ్ ఒంటేపై గల కజావా వెనుక రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి కూర్చున్నప్పుడు హుజూర్ (స) ఓ ముఆజ్ బిన్ జబల్! అని పిలిచారు. అందుకు ఓ రసూలుల్లాహ్! ఇక్కడే ఉన్నాను. మీ సన్నిధిలో ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. మరల హుజూర్ (స) ఓ ముఆజ్! అని పిలువగా, ఇక్కడే ఉన్నాను ఓ రసూలుల్లాహ్! మీ సన్నిధిలోనే ఉన్నాను ఓ రసూలుల్లాహ్ ! అని సమాధానం ఇచ్చారు. మరల మూడవ సారి కూడ ఓ ముఆజ్! అని పిలువగా, ఓ రసూలుల్లాహ్ ఇక్కడే ఉన్నాను, మీ సన్నిధిలోనే ఉన్నాను అని సెలువిచ్చారు. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు: ఎవరైన మనస్ఫూర్తిగా నిజాయితితో అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధ్యులు లేరు, ముహమ్మద్ రసూలుల్లాహ్ అల్లాహ్ సందేశహరులు అని సాక్ష్యమిచ్చినచో వారిపై తప్పకుండా నరకం నిషేదించబడును. అందుకు హజ్రత్ ముఆజ్! ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయాన్ని నేను ప్రజలకు తెలిపినచో వారు సంతోషిస్తారు కదా! అని విన్నవించుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడు ప్రజలు కేవలం ఈ ఒక్క వాక్యముపైనే ఆచరిస్తూ ఇతర సత్కార్యములు చేయకుండా ఉంటారు. అందుకే ప్రజలకు తెలియజేయకుము అని అన్నారు. కాని హజ్రత్ ముఆజ్ మృతి చెందునప్పుడు పాపము నుండి కాపాడబడుటకు అనగా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయంను ప్రజలకు తెలియకుండా దాచినచో పాపము తగులును అనే భావన వారికి గలదు. అందుకే వారు తమ మరణం కంటే ముందు ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేయుటకు ప్రయత్నించారు. (సహి బుఖారి, కితాబుల్ ఇల్మ్, బాబ్ మన్ ఖస బిల్ ఇల్మి ఖౌమన్, హదీస్ 128).

తాను మృతి చెందుతున్నప్పుడు విద్యావంతులకు ఆ విద్యను గూర్చి తెలియజేయాలి అని బహుశ వారు భావించి ఉండవచ్చును. కాని వారి జీవితంలో అనగా ఆరోగ్యముగా ఉన్నప్పుడు ఈ విషయాన్ని తెలియ జేయలేదు. అందుకే హజ్రత్ షా వలి ఉల్లాహ్ గారు బుఖారి విశ్లేషణలో ఈ విధముగా వ్రాసారు: ఇక్కడ కొన్ని కథనాలు గలవు. కావున వాటిని ఆధారము చేసుకొని ఈ విధముగా వ్రాసారు: కొన్ని విజ్ఞాన పరమైన అంశాలను కొందరు మేధవుల వరకే పరిమితం చేయాలి. ఎందుకనగా సాధారణ ప్రజలు వాటి సరైన భావం వరకు చేరుకోలేరు. ఫలితముగా ప్రయోజనం కంటే నష్టాన్నే ఎక్కువగా పొందుతారు. కేవలం ఈ ఒక్క వాక్యమునే ఆచరించడం ఇతర సత్కార్యములను అచరించకపోవడానికి కారణం అవుతుంది. అనగా లా ఇలాహ్ ఇల్లల్లాహ్ ముహమ్మదు రసూలుల్లాహ్ అని విశ్వసించి, ఇతర సత్కార్యములను ఆచరించక పోవడం సరైనది కాదు. అయినా కూడ నేడు ముసల్మానుల విశ్వాసాన్ని చూసినచో అలాగే ఉన్నది. కేవలం వారు పేరుకే ముసల్మానులు. కల్మా చదివిన తరువాత మరే సత్కార్యాన్ని ఆచరించవలసిన అవసరం లేదని భావిస్తున్నారు.

మరల హజ్రత్ షా గారు ఈ విధముగా వ్రాస్తున్నారు: ఈ హదీస్ ఇలాంటి విషయాలను ఎంతో స్పష్టముగా వెల్లడిస్తుంది. అనేక హదీస్‌లు కూడ ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నాయి. మరల ఇలా వ్రాసారు. ముస్లిం హదీస్‌లో కూడ హజ్రత్ ఇబ్నే మస్‌వూద్ ఒక కథనము కూడ సరైనదిగా పొందు పర్చబడింది. ఆ కథనములో ఈ హదీస్ పదాలు గలవు:

మా అన్‌త బిముహద్దిసిన్ ఖౌమన్ హదీసన్ లా యబ్‌లుఘ్‌హు ఉ ఖూలుహుం ఇల్లా కాన లి బఅజి హిం ఫిత్‌నతున్.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ఈ ఉపదేశముల భావమేమనగా ప్రజలను వారి తెలివి తేటలను బట్టి సంబోధించవలెను. ఎందుకనగా కొన్ని విషయములు ఆపదలో పడవేస్తాయి. ఇప్పుడు మేము చూస్తాము, వ్రాస్తాము. అనగా షాహ్ గారిట్లు వ్రాశారు. ఇతర కథనములు చాలా విస్తారంగా వున్నాయి. వారు చెప్పిన విషయములను ఇప్పుడు చూద్దామ్. విశ్వాసము పేరున ఎలా కొందరు లాఇలాహ ఇల్లల్లాహ్‌ను నోటితో ప్రకటించి సాకుగా చేసుకున్నారు. శాసన బాధల నుండి తమను తాము దూరముంచి విశ్వాస పట్టా ఇవ్వదలచినారు. సిద్ఖన్ మిన్ ఖల్‌బిహి అనగా దాని అనివార్య విషయములను నిర్లక్ష్యము చేస్తున్నారు. ప్రతి మౌల్వీ, మెంబర్ మీద ఖుత్బా ఇచ్చే ప్రతి వ్యక్తి " తన వెనుక నమాజ్ చదివే ప్రతి ఒక్కరు అదే కలిమా చదివినచో వారికి పట్టా లభించును. అంతకు మించి వారికి మరే విషయము అవసరము లేదు" అని భావిస్తున్నారు. ఇంకా వారిట్లు వ్రాసిరి. విశ్వాసంను కేవలం నోటితో ప్రకటించే విశ్వాసులున్నా కూడ, చివరి కాలములో ఉన్నటువంటి ముసల్మానుల హృదయములలో మరియు నోటిలో గాకుండా కృత్తికా నక్షత్రము వరకు చేరిపోవును అని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియ జేశారు. ఇది కలియుగ ముసల్మానులను గూర్చి చేసిన భవిష్యవాణి. ఆ కాలములో విశ్వాసులు ఉన్నప్పటికి, కలిమా చదివే వారు కూడ ఉంటారు అనే విషయము కూడ హుజూర్ (స) ఆనాడే చెప్పారు. మరల షాహ్ రజి ఈ విధముగా వ్రాసారు: మన్ లఖియ అల్లాహ్ లా యుష్‌రికు బిహీ షైఅన్. అనగా మరణించు వరకు అన్ని రకాల అన్యారాధనల నుండి దూరముగా ఉండునట్టి వ్యక్తి స్వర్గములో ప్రవేశించును. హజ్రత్ మఆజ్ రజిను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు మూడు సార్లు పిలిచి మౌనము పాటించిన తర్వాత ఈ విషయము తెలుపుట అనగా ఈ పద్ధతిలో వారి ఆసక్తి, కోరికను పెంచారు. రెండు మూడు సార్లు అన్నప్పుడు లబ్బైక్ అనగా నేను వున్నానని వారన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చెప్తారో అని ఇలా వారిలో శ్రద్ధ, ఆసక్తి ఏర్పడినది. ప్రత్యేక శ్రద్ధ, ఉత్సాహము కలిగిన తర్వాత వారు ఆ విషయము వారికి

తెలిపారు. ఇంకా షాహ్ గారిట్లు వ్రాసారు. ఇలా వారు తెలిపే విషయము పట్ల వారికి ఆసక్తి ఏర్పడి, వారి మనసుపై ఒక ప్రత్యేక ప్రభావము పడినది. ఈ విషయమును వారు గుర్తుంచుకోవాలని వారికి మూడు సార్లు గుర్తు చేయించారు. హజ్రత్ మఆజ్ రజికూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును పూర్తిగా గౌరవించారు. ఒక ముఖ్యమైన విషయము చెప్పనందుకు నాకు పాపము తగులునని వారు భావించినప్పుడే వారు తమ మరణానికి ముందు ఆ విషయమును తెలిపారు. (సహీ బుఖారీ, అనువాదం, సంపుటి 1, పుట 211-212, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా)

అంతేగాని ఒక విషయము నీకు తెలిసినప్పుడు దానిని నువ్వు ఎందుకు ఇతరులకు చెప్పలేదు అని అల్లాహ్ తఆలా శిక్షించవచ్చునని వారు భావించి, కనీసం విద్యావంతులకైనా ఆ విషయమును తెలియపర్చవలెనని వారు తెలిపారు.

వాస్తవానికి నేడు ముస్లిములు విశ్వాసమును ప్రకటించి, కలిమా చదివి అన్యారాధన నుండి పవిత్రులమైనామని భావిస్తారు. కాని హృదయములు మాత్రం అన్యారాధనతో నిండి వుంటాయి. ఎందుకనగా వారు ప్రాపంచిక విషయములను నమ్ముకొని వున్నారు. ఖుత్బాలు ప్రసంగించే పెద్ద పెద్ద ఉపన్యాసకుల వాస్తవమును తెలుసుకున్నచో వారు కూడ ప్రాపంచిక విషయములను నమ్ముకొని వున్నారు. కలిమా చదివే వ్యక్తులపై నరకం నిషేధించబడుననే విషయము హదీసులో ప్రస్తావించ బడెను. ఈ హదీస్‌తో స్పష్టమగు విషయమేమనగా అంతిమ ఫలితము అల్లాహ్ తఆలా ప్రసాదించును కాని మానవుడు కాదు. కలిమా చదివే వ్యక్తిని అవిశ్వాసి అని ప్రకటించే హక్కు మానవునికి లేదు. మనము ఎవరిని కూడ ముస్లిం కాదని అనలేము. ఇటువంటి కల్పిత తీర్పులు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనకు విరుద్ధమైనవి. ప్రతస్తుతం రబీవుల్ అవ్వల్ పేరున ఎద్ద ఎత్తున మీలాదున్నబీ వేడుకలు జరుపుకుంటున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హితోపదేశములను, ఆదర్శములను పాటించుట మనకు చాలా ముఖ్యము. అంతేగాని స్వయంకృత విద్యను నమ్ముకొని తమను తామే ముస్లిం అని భావించుకోకూడదు. కలిమా చదివే వారి విషయమును అల్లాహ్ తఆలాకు అప్పగించండి. ఇటువంటి విషయములు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆనందపరచును. సమాజము తరపున వారికి ఆనందము కలుగును. వారిపై దురూద్ పంపుతుండవలెను. ఈ సమాజమును అల్లాహ్ తఆలా గాలికి వదిలి పెట్టలేదని, దీని పునరుద్ధరణ కొరకు వాగ్దానము మేరకు భవిష్యవాణిని పూర్తి చేస్తూ మసీహ్ మౌవూద్‌ను పంపెనని కృతజ్ఞత తెలుపవలెను. వారు మనకు ఈ కలిమా, శాసనములోని ఆదేశములను పాటించుట గురించి వాస్తవము మనకు తెలుపుతున్నారు. తద్వారా మనపై నరకపు అగ్ని నిషేధించబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నిరాకరించే వారికి అల్లాహ్ తఆలా తెలివి ప్రసాదించుగాక! వారు ఈ విషయమును అర్థము చేసుకొందురు గాక! ఇస్లాం వాస్తవికత, కలిమా వాస్తవికతను అర్థము చేసుకొను భాగ్యము అల్లాహ్ తఆలా మనకు కూడ ప్రసాదించుగాక!

హజ్రత్ మఆజ్ బిన్ జబల్ రజి ఇట్లు ఉల్లేఖించారు. తబూక్ యుద్ధ సంవత్సరము మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బయలు దేరాము. ఆ సమయంలో హుజూర్ (స) నమాజులను కలిపి చదివించేవారు. జుహ్ర్‌తో పాటు అస్ర్, మగ్రిబ్‌తో పాటు ఇషా కలిపి చదివించేవారు. ఒక రోజు హుజూర్ (స) నమాజు కొరకు కొంచెం ఆలస్యము చేశారు. హుజూర్ (స) బయటకు వచ్చి జుహ్ర్‌తో పాటు అస్ర్ కలిపి చదివించారు. మరల లోనికి వెళ్ళారు. అనంతరం మరల బయటికి వచ్చి మగ్రిబ్‌తో పాటు ఇషా కలిపి చదివించారు. తర్వాత ఇట్లనిరి. రేపు మీరు తబూక్ చెలిమ వద్దకు చేరుకుంటారు. ఇన్‌షాఅల్లాహ్. దీని అర్థము నాలుగు నమాజులను కలిపి చదివినారని కాదు. తక్కువ సమయము వుండేది. జుహ్ర్ నమాజు అస్ర్‌తో కలిపి చివరి సమయములో చదివేవారు. అలాగే మగ్రిబ్, ఇషా కలిపి ప్రారంభములోనే చదివించేవారు. చెప్పదలచిన విషయమేమనగా వారిట్లనిరి. రేపు మీరు ఇన్‌షాఅల్లాహ్ తబూక్ చెలిమ వద్దకు పొద్దెక్కిన తర్వాత చేరుకుంటారు. కొంచెం ఆలస్యముగా పొద్దెక్కిన తర్వాతనే మీరు ఆ చెలిమ వద్దకు చేరుకుంటారు. హుజూర్ (స) చేరుకునే సమయమును అంచనా వేసి మీరు పగలు చేరుకుంటారని తెలిపిరి. నేను అక్కడికి చేరుకోనంత వరకు మీలోని ఎవరు ఆ నీటిని ముట్టుకోవద్దు. అక్కడికి చేరుకొని నీరు త్రాగడం మొదలు పెట్టకండి. నేను చేరుకునేంత వరకు ఆ నీటిని ముట్టుకోకండి. కథకుడు ఇట్లు తెలిపెను. మేము ఆ చెలిమ వద్దకు చేరుకున్నాము. కాని ఇద్దరు వ్యక్తులు మా కంటే ముందే అక్కడికి చేరుకొన్నారు. ఆ చెలిమ ఒక దారము వలె సన్నగా ప్రవహించు చుండెను. అనగా ఆ చెలిమలో నుండి కొద్ది కొద్దిగా నీళ్ళు ప్రవహించ సాగెను. చాలా తక్కువ మోతాదులో చెలిమ ప్రవహిస్తుండెను. మీరు ఈ నీటిని ముట్టుకోలేదు కదా ! అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అడుగగా, అవును మేము దానిలో నుండి నీటిని తీసుకొని త్రాగినామని వారిద్దరు సమాధానమిచ్చారు. నేను వారించినను మీరిద్దరు ఎందుకు దానిలో నుండి నీరు త్రాగినారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మందలించారు. అల్లాహ్ తఆలా కోరినంతగా వారిని వారు సల్లం కోపగించుకొనిరి. కథకుడు ఇట్లు తెలిపెను. అనంతరం ప్రజలు ఆ చెలిమ నుండి తమ చేతుల ద్వారా కొద్దికొద్దిగా నీళ్ళు పట్టి ఒక పాత్రలో పోయగా, ఆ పాత్ర నిండినది. కారణం, అక్కడ కేవలం సన్నటి నీళ్ళ ధారా మాత్రమే వస్తుండెను. కథకుడు ఇట్లు తెలిపెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ నీటితో తమ రెండు చేతులు కడుక్కున్నారు. ముఖము కడుక్కున్నారు. అనంతరం ఆ నీటిని తిరిగి ఆ చెలిమలోనే పోశారు. అనగా ఆ చెలిమ వద్ద కూర్చొని తమ ముఖమును కడుక్కొనుచున్నప్పుడు హుజూర్ (స) వినియోగించిన నీరు మరల ఆ చెలిమలోనే కలసిపోయెను. తద్వారా ఆ చెలిమ వేగంగా ప్రవహించ సాగెను. హుజూర్ (స) చేతులు, ముఖము కడుక్కున్న తర్వాత సన్నగా ప్రవహిస్తున్న చెలిమ అధిక నీటితో వేగంగా ప్రవహించ సాగెను. తద్వారా ప్రజలు పుష్టిగా నీరు త్రాగారు. అనంతరం హుజూర్ “ ఓ మఆజ్! నీవు దీర్ఘాయుష్షు పొందినచో ఈ ప్రాంతము తోటలతో నిండిపోవడంను నువ్వు చూచెదవు అని” అన్నారు.

(సహీ ముస్లిం, కితాబుల్ ఫజాయిల్, బాబ్ ఫి ముఅజ్‌జాతు న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 706).

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ చేరుకోగానే ఈ మహిమ సంభవించినట్లు హదీసుల పుస్తకముల ద్వారా తెలుస్తుంది. ఇబ్నె హష్షామ్ అనే చరిత్ర పుస్తకములో ఈ సంఘటన లభిస్తుంది. తబూక్ అనే ప్రాంతము నుండి తిరిగి వస్తుండగా ముశఖ్ఖఖ్ నామము గల లోయలో ఈ ఘటన చోటు చేసుకున్నది. (సీరతున్నబవియ్యా లి ఇబ్నే హష్షామ్, పుట 821-822, ఘజ్వా తబూక్, ఫి రజబ్ సనత్ తిస్అ, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001).

ఈ సంఘటనను హజ్రత్ ఇమామ్ మాలిక్ గారు తమ ముఅతా అను పుస్తకములో కూడ వ్రాశారు. ముహమ్మద్ బిన్ అబ్దుల్ బాఖీ జర్ఖాని ఈ హదీసును విశ్లేషణ తెలుపుతు ఇట్లు వ్రాశారు. అబూ వలీద్ బాకీ గారిట్లు తెలిపిరి. ఇదొక రహస్య సువార్త. కావున అది పూర్తి అయినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకంగా హజ్రత్ మఆజ్ రజిను గురించి ప్రస్తావించారు. ఎందుకనగా వారు సిరియా దేశమునకు వెళ్ళిపోయారు. అక్కడే వారు మృతి చెందారు. హజ్రత్ మఆజ్ రజి ఈ ప్రదేశమును చూస్తారని, ఆ లోయ హుజూర్ (స) శుభము వలన వృక్షములు, తోటలతో నిండిపోవునని దైవవాణి ద్వారా తెలుపబడెను.

అల్లామా ఇబ్నె అబ్దుల్ బిర్ర్ ఇట్లు తెలిపిరి. ఇబ్నె వజ్జాఅ ఇట్లు ఉల్లేఖించారు. ఆ చెలిమ చుట్టు ప్రక్కల స్థలమును మొత్తం నేను చూశాను. ఆ ప్రాంతమంతయు వృక్షములు, పచ్చదనము, సశ్యశ్యామలగా ఎంతో అందముగా ఉండెను. బహుశా ఇది ప్రళయ దినము వరకు కొనసాగును. అలాగే హుజూర్ (స) భవిష్యవాణి కూడ ప్రళయ దినము వరకు కొనసాగును. (షరఅ జర్కాని అలల్ మౌతా, భాగం 1, పుట 436, కితాబు ఖసరు స్సలాతు ఫిల్ సఫర్, బాబుల్ జమఅ బైన స్సలాతైన్... దారుల్ హయా అత్తారాసుల్ అరబి, బెహరూత్ 1997).

ఇబ్లిస్ సీరతున్నబ్వీ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఇట్లు వ్రాసి వుంది. తబూక్ షరీఅహ్ విభాగ నాయకుడు ఇట్లు తెలిపెను. ఈ చెలిమ పావు తక్కువ 14 వందల సంవత్సరముల నుండి రెండు సంవత్సరముల క్రితం వరకు వరుసగా ప్రవహిస్తుండెను. కాని ఆ చెలిమ క్రింది భాగాన ట్యూబ్ వెల్ త్రవ్వినందున, ఆ చెలిమ నీరు ఆ ట్యూబ్ వెల్ వైపు మళ్ళిపోయినది. సుమారు 25 ట్యూబ్ వెల్‌లో విభజించబడినందున ఇప్పుడీ చెలిమ ఎండిపోయినది. అనంతరం వారు మమ్ములను ఒక ట్యూబ్ వెల్ వైపు తీసుకెళ్ళారు. అక్కడ నాలుగు ఇంచుల ఒక పైప్ ఉండగా మేము చూశాము. ఎటువంటి యంత్రము లేకుండానే అతి వేగంగా దాని నుండి నీరు ఉబికి వస్తున్నది. దాదాపు ఇదే పరిస్థితి మిగతా ట్యూబ్ వెల్‌లలో వున్నట్లు మాకు తెలుపబడెను. ఇది పూర్తిగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మహిమ శుభమే. మదీనా, ఖైబర్ తప్ప మరెక్కడా మాకు ఇంతటి నీరు కనిపించలేదు. వాస్తవానికి తబూక్‌లోని నీరు ఆ రెండింటి కంటే ఎక్కువ వుంది. ఈ నీటిని పారిస్తు ఇప్పుడు తబూక్‌లో అన్ని చోట్ల తోటలు పండిస్తున్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి వల్ల తబూక్ ప్రాంతం మొత్తం తోటలతో నిండిపోయినది. దిన దినము వ్యాపిస్తున్నది. (ఇబ్లిస్ సీరతున్నబ్వీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 431, దారుస్సలాము రియాజ్ 1424హి॥)

వీరి శేష ప్రస్తావన తర్వాత చేయబడును. ఇన్‌షాఅల్లాహ్.

జుమా తర్వాత నేను కొన్ని జనాజాలు కూడ చదివించెదను. ఇప్పుడు వారి గురించి ప్రస్తావించెదను. మొదటి ప్రస్తావన మౌల్వీ పర్జాన్ ఖాన్ గారిది. వీరు ఖుర్దా, నయాగఢ్ జిల్లాల ముబల్లిఘ్ ఇంచార్జిగా వుండిరి. షుగర్ వ్యాధి గ్రస్తులు. టైఫాయిడ్, తీవ్ర యమూనియా వల్ల వారిని ఆసుపత్రిలో చేర్పించారు. 10 సెప్టెంబర్ తేదీన అకస్మాత్తుగా వారక్కడ మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజీవూన్. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరి వెనుక వీరి భార్య సకీనా బేగంతో పాటు ఒక కుమార్తె పరీహ, ఒక కుమారుడు చిరంజీవి రీహాన్ వున్నారు. జమాఅత్ పనులలో వీరు చాలా ముందంజలో వుండేవారు. మంచి మనస్కులు. తమ క్రింద పని చేసే ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్ల అవసరాలను చక్కగా తీర్చేవారు. నిరాడంబరులు, సత్ప్రవర్తనులు, పుణ్యాత్ములు, వినమ్రులైన వ్యక్తి. 1980 సం॥లో జామిఅహ్ అహ్మదియ్య ఖాదియాన్‌లో ఉత్తీర్ణులైనారు. 88 సం॥లో కాదు 1980 సం॥లో చేరారు. 1988 సం॥లో ఖాదియాన్ జామిఅహ్ నుండి ఉత్తీర్ణులై, సేవలు ప్రారంభించారు. శ్రమటోడ్చి, వినయము, అంకిత భావముతో 32 సం॥ల వరకు సేవలందించారు. ఈ కాలములో వారు అనేక చోట్ల బైఅత్‌లు చేయించారు. జమాఅత్‌లను కూడ ఏర్పాటు చేశారు. వారి భార్య సకీనా బేగం ఇట్లు తెలిపారు. మౌల్వీ ఇట్లు తెలిపేవారు. మొదటి నియామకం హర్యానాలో అయినది. ఒక ప్రాంతము లేకుండెను. ఆ ప్రాంతములో అహ్మదీయులెవరు లేకుండెను. వివిధ ప్రాంతములలో సంచరిస్తు ప్రచారము చేసేవారు. తద్వారా సెట్లర్లను ఏర్పాటు చేసేవారు. అప్పుడొకసారి హర్యానా రాష్ట్రములోని ఒక గ్రామమునకు చేరుకున్నాము. అక్కడి ప్రజలకు జమాఅత్ సందేశము అందించాము. అక్కడి స్థానిక ఒక వ్యక్తి ఇట్లనెను. మా బర్రె పాలు ఇవ్వడం లేదు. మీ జమాఅత్ నిజమైనది అయినచో మీరు ప్రార్థన చేసి ఇవ్వండి. నేను దానిని బర్రె త్రాగించెదను. తద్వారా అది పాలిచ్చును. ఈ మహిమ సంభవించినచో మీరు నిజమైన వారని భావిస్తు మేము కటుంబమం మొత్తం బైఅత్ చేయుదుము. మౌల్వీ గారు ఇంకా ఇట్లు తెలిపిరి. కావున నేను ఫాతిహా అధ్యాయము, దురూద్ షరీఫ్ చదివి మరి కొన్ని దుఆలు చదివి నీళ్లలో ఊది ఆ వ్యక్తికి ఇచ్చాను. ఆ నీటిని తీసుకొని ఆ వ్యక్తి వెళ్ళి పోయెను. ఆ గ్రామములోని ఒక వృక్షము క్రింద నేను రాత్రతంతా కూర్చొని వున్నాని మౌల్వీ గారు తెలిపారు. ఓ అల్లాహ్! మసీహ్ మౌవూద్ మహిమ బహిర్గతము చేయమని దుఆలు చేస్తూ రాత్రి గడిపినాను. ఉదయం కాగానే మౌల్వీ గారిట్లు చూసిరి. ఒక వ్యక్తి బకీటు పట్టుకొని వస్తున్నాడు. అందులో పాలు వుండెను. ఆ వ్యక్తి ఇట్లనెను. మౌల్వీ గారు! మా బర్రె పాలించినది. అతడు తన ఆనందమును తెలుపుతు ఇంకా ఇట్లు తెలిపెను. అహ్మదియ్య జమాఅత్ నిజమైనదని మాకు అర్థమైనది. మా కుటుంబం మొత్తం అహ్మదియ్య జమాఅత్‌లో చేరుతుంది. వారి కుమారుడు రీహాన్ ఇట్లు తెలిపిరి. వారిలో నిరాడంబరత, వినయము చాలా వుండెను. చాలా మృదు స్వభావికులు. ప్రతి ఒక్కరితో ఆప్యాయతతో కలిసేవారు. అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు, జమాఅత్ సేవ కొరకు తమ జీవితము గడిపినారు. వర్తమాన ఖలీఫా గారి ప్రతి ఆదేశము, మార్గదర్శనమును తప్పక పాటించేవారు. మాకు సైతం ఇదే విషయమును ఆదేశించేవారు. మాతో ఎల్లప్పుడు ప్రేమానురాగాలతో వ్యవహరించేవారు. జమాఅత్ పనులతో పాటు ఇంటి పనులలో కూడ సహకరించేవారు. తల్లికి సహాయపడేవారు. జీవితాంతం వారు తమ నమాజులను రక్షించుకున్నారు, మీ నమాజులను కూడ రక్షించారు. సత్పథమును అవలంభించాలని సదా మాకు సూచించేవారు. ఒక ఆదర్శవంతులైన ముబల్లిఘ్ అని, చాలా సహానుభూతి పరులని, వారిలో మేమెన్నడు కోపము చూడలేదని వారితో పని చేసే ముఅల్లిమీన్లు, ముబల్లిఘీన్లు అందరు తెలిపారు.

మరో జనాజ అబ్దుల్లాహ్ మోసీకో గారు లోకల్ మిష్నరి మలేషియా గారిది. అక్టోబర్ 7వ తేదీన స్పృహ కోల్పోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. కాని స్వస్థత కలుగలేదు. అదే రాత్రి మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వయస్సు 68 సంవత్సరములుండెను. వసియ్యత్ చేసి వుండిరి. వీరి వెనుక భార్యతో పాటు 8 పిల్లలున్నారు. వీరు మలేషియాలోని ఇద్దరు మురబ్బీలు సలాహుద్దీన్ గారు, మన్సూర్ అహ్మద్ గారి మామయ్య. అబ్దుల్లాహ్ బోసీకో గారు ఫిల్పాయిన్‌లో జన్మించారు. యునివర్సిటిలో ఉత్తీర్ణులైన తర్వాత ముస్లిం ఆర్గనైజేషన్ మోరో నేషనల్ లిబరల్ ఫ్రంట్‌లో చేరారు. ఈ ఆర్గనైజేషన్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా పోరాడుతుండెను. ఫిల్పాయిన్‌లో ఇస్లామీయ ప్రభుత్వము ఏర్పాటు చేయాలని వీరు ఉద్యమించేవారు. 1973 సం॥లో వీరి తల్లిదండ్రులు మలేషియాకు వలస వచ్చి, సన్దాకన్ సబాలో నివాసము ఏర్పరచుకున్నారు. అల్లాహ్ తఆలా వారికి పవిత్ర మనస్సు ప్రసాదించెను. వారికి స్వప్నములో అనేక సార్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, ఖలీఫతుల్ మసీహిస్సాని, ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ దర్శనమిచ్చారు. అల్లాహ్ తఆలా కోరిక మేరకు జల్సా సాలానా తానాకీనా బాలూ 1973 సం॥లో పాల్గొను అవకాశము వీరికి లభించినది. అక్కడ జల్సా చూసిన తర్వాత జల్సా వాతావరణము వీరి విశ్వాసము పెరుగుటకు కారణమైనది. కావున వారు బైఅత్ చేసిరి. వారు నివాసముంటున్న సన్దాకన్ ప్రాంతములో ముబల్లిఘ్ ఎవరు లేకుండెను. వారొక దాహం గల ఆత్మగా వుండిరి. కావున తమ దాహమును తీర్చుకొనుటకు వారు జమాఅత్ లిటరేచర్‌ను బాగా పఠించారు. ప్రచార ఉత్సాహము చాలా వుండెను. వారు తమ ఈ ఉత్సాహమునకు కార్యరూపం దాల్చారు. మిత్రులు, బంధువులలో, తమ ప్రాంతములో విపరీతంగా ప్రచారము చేశారు. వారి ప్రచార ఫలితముగా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 26 NOV 2020 Issue No. 48.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

చాలా మంది అహ్మదీయులైనారు. ఇస్లాంలో చేరారు. ఈ ప్రచార ఉత్సాహము వలన వారు తమను తాము అంకితం చేశారు. ముబల్లిఘ్‌గా వారి నియామకం జరిగెను. ఫిల్పాయిన్‌లో ఖైరుద్దీన్ మారూస్‌తో కలిసి ఫిల్పాయిన్‌లో ప్రచారము చేయు అవకాశము వీరికి లభించినది. తమ సత్య స్వభావము, విద్యా పట్ల ఆసక్తి, వినయము, విధేయత, దైవభీతి వలన వీరు అక్కడ కూడ చాలా పని చేశారు. క్రైస్తవులతో చర్చించేవారు. చాలా మందిని ఇస్లాంలో చేర్పించారు. ఉర్దు మాట్లాడలేక పోయినను నేర్చుకొనుటకు ఉత్సాహము చూపేవారు. చాలా పంక్తులు నోటికి గుర్తుండెను. నజమ్‌లు కంఠస్థం చేసిరి. ఆతిథ్యము పట్ల చాలా ఆసక్తి కలిగి వుండిరి. జుమా నమాజుకు వచ్చేవారికి అతిథి మర్యాదలు చేసేవారు. క్రమ శిక్షణ కలిగిన మనిషి అయినందున ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో వుండాలని కోరుకునేవారు. కావున వారు ఇదే తరహాలో శిక్షణనిచ్చేవారు. కొన్ని సంవత్సరముల నుండి నడవడంలో ఇబ్బంది కలుగుతుండెను. ఈ ఇబ్బంది వున్నను తమ విధులలో ఎలాంటి ఆటంకము కలుగనివ్వలేదు.

మూడవ జనాజ అబ్దుల్ వాహిద్ ముఅల్లిమ్ సిల్సిలహ్ ఖాదియాన్ గారిది. వీరు సెప్టెబర్ 12వ తేదీన 56 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు క్రైస్తవ కుటుంబానికి చెందినవారు. వీరి కుటుంబములో మొదట వీరి పెద్ద సోదరుడు రిటైర్డు ముఅల్లిమ్ బైఅత్ చేయు అనుగ్రహము పొందారు. అనంతరం కుటంబము మొత్తం బైఅత్ చేసెను. మృతులు అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత జామిఅతుల్ ముబష్షిరీన్‌లో ప్రవేశము పొంది మూడు సంవత్సరముల శిక్షణ పొందారు. అక్కడ చదువు పూర్తి చేసుకొని ఇవిధ ప్రాంతములలో ప్రచారము చేశారు. ఖాదియాన్‌లో కూడ వివిధ వీధులలో శిక్షణ, సంస్కరణ బాధ్యతలు నిర్వర్తించారు. సంపూర్ణ విధేయత, పూర్తి శ్రద్ధతో విధులు నిర్వహించేవారు. ప్రచారములో ఆరితేరి వుండిరి. వీరి ద్వారా ఖాదియాన్‌లో ముగ్గురు క్రైస్తవ, ముగ్గురు అహ్మదియేతర కుటుంబములు జమాఅత్‌లో చేరారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరిలోని ఇద్దరు వ్యక్తులు వసియ్యత్ కూడ చేశారు. కేవడం చేరడమే కాక పుణ్యములలో ముందంజ వేశారు. వీరి వెనుక భార్యతో పాటు ఇద్దరు కుమారులున్నారు. ఒక కుమారుడు ఇదే సంవత్సరం జామిఅహ్ అహ్మదియ్యలో ఉత్తీర్ణులైనాడు. అనగా మురబ్బి అయినాడు. అల్లాహ్ తఆలా ఈ మృతులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరందరిని క్షమించి, కరుణించుగాక! వీరి సంతానము కూడ వీరి పుణ్యములను కొనసాగించుగాక! వీరు కోరుకున్నంత మేరకు వీరి సంతానము శిక్షణ పొంది అల్లాహ్ తఆలా ఆశయము మేరకు వుందురు గాక! వీరిలోని జీవితము అంకితము చేసిన కొందరు పిల్లలు ఖిలాఫత్‌నకు నిజమైన సహాయకులగుదురు గాక! అల్లాహ్ తఆలా క్షమాగుణము, కరుణామయతో వ్యవహరించుగాక! నేను చెప్పినట్లు జుమా నమాజ్ తర్వాత వీరి జనాజ నమాజ్ చదివించెదను. అన్‌షాఅల్లాహ్.

**నూరుల్ ఇస్లాం**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

(2వ పేజి తరువాత చదువుము)

అతడు కూడ ఇలాంటి దైవవాణిని ప్రచురించెను, చివరికి అతడే తొందరగా ఈ ప్రపంచము నుండి కనుమరుగయ్యేను. ఆ తరువాత అబ్దుల్ హఖ్ ఘజన్వి వ్యతిరేకించెను. తనకు పోటిగా ముబాహిలా చేస్తూ అసత్యున్ని దేవుడు శపించుగాకా! శుభములన్నింటి నుండి దూరం చేయును గాకా! ప్రపంచీకులలో అతనికి ఎలాంటి ఆమోదపు సంకేతములే ఉండకపోవును గాకా!, అని దుఆ చేసెను. ఆ దుఆల ఫలితము ఎలా ఉండెనో, ఇప్పుడు అతడు ఏ స్థితిలో ఉన్నాడో, మేము ఏ స్థాయిలో ఉన్నామో మీరు చూసే ఉంటారు. ఆ ముబాహిలా తరువాత అల్లాహ్ తాలా అన్ని రంగాలలో నాకే ప్రగతిని నొసెంగెను. ఆకాశం నుండి, భూమండలం నుండి గొప్పగొప్ప సంకేతాలను ప్రదర్శించెను. ఒక ప్రపంచాన్నే నావైపు మళ్ళించెను. ముబాహిల జరిగిన సమయంలో కేవలం 40 మంది మిత్రులే నాతో ఉండేవారు. నేడు ఆ మిత్రుల సంఖ్య 70వేలకు చేరింది. నేటి వరకు 2 లక్షల పైబడి ఆర్థిక విజయాలను సాధించాను. ఒక ప్రపంచాన్ని బానిసవలే అంకితం చేసెను. భూమంచుల వరకు నాకు కీర్తిని ప్రసాదించెను. ముందుగా ఖాదియాన్ రమ్ము. అభిమానుల సైన్యం ఏ విధముగా ఇక్కడ గూడారాలను వేసుకొని ఉందో చూడండి. ఆ తరువాత అమృతసర్‌లో అబ్దుల్ హఖ్ ఘజన్విని ఏ కొట్టు వద్దనో, రోడ్డుపైనో ఏ స్థితిలో నడుస్తున్నడో చూడండి. అప్పుడు వాస్తవం తెలుస్తుంది. దేవుని శక్తి ఎంతో స్పష్టముగా నాకు సహక రించుటకు ఆకాశం నుండి దిగివస్తుంది. కాని వీరు మాత్రం గుర్తు పట్టడం లేదు. ఎంతటి విచారకరం!. (నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 409).

**ఒకవేళ వెయ్యిమంది మౌల్వీలు మసీహ్ మౌవూద్ మరణం కొరకు దుఆ చేసినను, వారందరు నాశనమై పోవుదురు.**

" నా అద్భుతాల వెలువడికి నా శత్రువులలో కొందరు కారకులైనారు. వారు నన్ను తమ వ్యతిరేకిగా భావించి, మాలో అసత్యుడు ముందుగా మరణించాలని దుఆ చేశారు. నేను తెల్పినట్లు మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి, మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్, అదే విధముగా అసత్యున్ని శపించిన వారిలో ముహమ్మద్ హుస్సేన్ గలడు. ఆ తరువాత వారందరు మరణించారు. ఒకవేళ వెయ్యి మంది మౌల్వీలు నన్ను తమ ప్రత్యర్థిగా భావించి, మాలో అసత్యుడు అందరికన్న ముందు మరణించాలని దుఆ చేసినచో తప్పకుండా ఆ మౌల్వీల బృందం మరణించునని గుర్తుంచుకోగలరు. వీరందరు మరణించారు. గర్వితుడైన ఏ మౌల్వీకైన ఈ అద్భుతంలో ఏమైన సంశయం గలదా?." (నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 466).

**ఈ పరంపరకు చెందిన వేలాది శత్రువులు ప్లేగ్ వ్యాదితో మరణించిరి.**

"బహుశా 9 సంవత్సరాలవుతుంది. సిర్రుల్ ఖిలాఫ పుస్తకంలోని 62వ పుటలో వ్యతిరేకులు వినాశనం చెందాలని, ప్లేగ్‌వ్యాది వెలువడాలని దుఆ చేయడం జరిగింది. కావున నేటి వరకు వేలాది వ్యతిరేకులు ప్లేగ్‌వ్యాది మరియు ఇతర విపత్తుల ద్వారా నాశనమైనారు. ఆ దుఆ ఇలా గలదు. "ఓనా ప్రభువా! ప్రతి దుష్టుడిని ప్లేగ్‌వ్యాదికి గురిచెయ్యి, ఏదేని విపత్తుతో నాశనంచెయ్యి, లేదా మరే విధముగానైన శిక్షించుము. బాధల నుండి నాకు విముక్తి కల్గించుము, నా శత్రువును ముక్కలు ముక్కలు చెయ్యి, మట్టిలో కలిపివెయ్యి, మట్టిలో క్రిందికి మీదికి కలుపుము." ఫలితముగా దేశంలో ప్లేగ్‌వ్యాది సోకింది. ఈ జమాఅత్‌ను వ్యతిరేకించు వేలాది శత్రువులు నాశనమైపోయారు. తరువాత సంభవించు వాటిని గూర్చి తెలియదు. కొందరు ఎన్నుకోబడిన మౌల్వీలు అంధులైనారు, మరి కొందరు చెవిటివారైనారు, మరి కొందరు పిచ్చివారైనారు, వారిలో చాలా మంది మరణించారు. ఈ దుఆ ఫలితముగా మౌల్వీ షాదీన్ పిచ్చివాడైనాడు, రషీద్ అహ్మద్ అంధుడైనాడు. ముహమ్మద్ భక్ష్ ప్లేగ్‌వ్యాదితో మరణించెను, లుధియానకు చెందిన ముగ్గురు మౌల్వీలు మరణించెను. ముహమ్మద్ హసన్, గులాం దస్తఘీర్ ఖసూరి, మోహియొద్దిన్ లఖూఖే కూడ నాశనమయ్యేను. అస్ఘర్ అలి ఒక కంటి చూపు పోయెను. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ **అఫ్ఘిర్** దుఆ పరిధిలోకి చేరెను.

(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 534).

**సమాప్తం.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz